సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 8 జూలై 2024 పేజీలు 11



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న ఆషాఢ మాసం బోనాలను ప్రజలకు మరింత కనువిందును కలిగించేలా అమ్మ వారి ఉత్సవాలను భారీ ఏత్తున నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

4 లో

అంగరంగ వైభవంగా ప్రారంభయిన

# గోల్కొండ బోనాల

- అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన అసెంబ్లీ స్పీకర్-రాష్ట్ర మంత్రులు
- పోతరాజుల విన్యాసాలు...డప్పు వాయిద్యాలు-మహిళల పూనకాలతో దద్దరిల్లిన గోల్కొండ కోట పరిసరాలు
- భారీగా తరలివచ్చి అమ్మవారికి బోనాలను సమర్పించిన భక్తజనం
- అడుగడుగునా పోలీసు బలగాల మోహరింపు-మొదటి బోనాలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు



కమలానగర్‌లో వనస్థలిపురం తూర్పు

# కాలనీల వాసుల సమావేశం

- ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి
- ఇసుక లారీ అడ్డా తీసి వేయించినందుకు ఎమ్మెల్యేకు కాలనీల వాసుల కృజ్ఞతలు
- వనస్థలిపురం రైతు బాజర్ వద్ద రహదారిని విస్తరించాలన్న కాలనీల వాసులు
- త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురంలోని కమలానగర్ కమ్యూనిటీ హాల్‌లో వనస్థలిపురం తూర్పు కాలనీల వాసుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీల వాసుల కోరిక మేరకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. మిగతా 2లో

నేరాల అదుపులో పోలీసులే కాదు...

# ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

జీడిమెట్ల మేజర్ న్యూస్ :

నేరాల అదుపులో పోలీసులే కాదు... ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పేర్కొ న్నారు. ఆదివారం 128 చింతల్ డివిజన్ రంగా నగర్ లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూత నంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణే కాకుండా నేరాల దర్యాప్తును వేగ వంతం చేయడంలో పోలీసులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. మిగతా 2లో



# పైప్ లైన్ వేస్తామని మురికి కాల్వను తవ్వారు-పైప్‌లు వెయ్యటం మరిచారు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్,134 డివిజన్, పాత ఆల్వాల్ అంబెడ్కర్ నగర్ కాలనీ లో మురుగు నీటి కాల్వను తవ్వి నూతన పైప్ లైన్ వేస్తామని చెప్పి పైప్ లు వేయలేదు సరికదా మంచిగా ఉన్న సిమెంట్ రోడ్లను తవ్వి వదిలేశారాణి స్థానికులు ఆరోపించారు.మొన్న జరిగిన ఎన్నికల ముందు కాలనీలో కొత్తగా మురికి కాల్వలు వేస్తామని తెచ్చిన పైపులు కాంట్రాక్టర్ తిసుకేల్ల రాని కాలనీవాసులు తెలిపారు.ఎన్నికలు అయిపోగానే పైపులు తీసుకోని పోయారు. 10 స%శీ%"రాల బి.ఆర్.యస్, ప్రబుత్వ హయాంలో ఒక్క పని కూడ చేయ్యలేదు, కమ్యూనిటీ హాల్ కోసం ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించు కోనే నాయకులు లేరు. స్వర్గీయ ,పి. జనార్ధన్ రేడ్డి గారు ఉన్నపుడు వేసిన రోడ్లు. అన్ని గల్లి లల్లో పగిలిపోయి, గుంతలు పడి ఉన్నవి.కావున ప్రస్తుతం ఉన్న ఎమ్ ఎల్ ఏ.,మర్రి రాజశేకర్ రెడ్డి, మల్కాజ్ గిరి, నియోజకవర్గం అంబేద్కర్ నగర్ కాలని,పర్య టించి మురికి కాల్వలు,రోడ్లు,మంచి నీటి, బోరింగ్, పించన్లు, సమస్యలు ఉన్నవి. యమ్,యల్.ఏ, కాలనీలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

అలాగే మురికి కాల్వ పైపులు ఎవ్వరు తిసుకేల్లారు?రోడ్లు ఎందుకు తవ్వి వదిలేశారు ? అని గద్దర్ అబిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి,%ఉ% ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాలు , డిమాండ్ చేస్తున్నాయి. లేద ప్రజలందరితోని పేద్ద ఎత్తున దర్నలు,రస్తారోకోలు చేస్తామని హేచ్చరిస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమ%శీ%లో సి.యల్.యాదగిరి, జి.రాజయ్య, రైల్వే బాలరాజ్, బి. రామకృష్ణా,డి.ఆనంద్,ఎల్లమయ్య, ఐలయ్య, శశిరాజ్, శ్యామ్ రావు, జంగం రాజు, రవి,ముత్యాలు ,మరి యు కాలనీవాసులు,పాల్గోన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం బోనాల ఉత్సవాలకు రూ.20 కోట్లు కేటాయింపు : మంత్రి కొండా సురేఖ

▶▶ బోనాల పండుగ విజయవంతానికి ప్రజల సహకారం ఎంతో అవసరం

▶▶ దేవాలయ కమిటీలకు –ఉత్సవాల నిర్వహణకు చెక్కుల పంపిణీ





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ఆషాడ మాస బోనాల దశాబ్ది ఉత్సవాలను ఆర్భాటంగా,అట్టహాసంగా,అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. బేగంపేట హరిత టూరిజం ప్లాజాలో ఆమె బోనాల దశాబ్ది ఉత్సవాలు–2024 ఏర్పాట్లకు సంబంధించిన చెక్కులను దేవాలయాల కమిటీలకు పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ తెలంగాణ బోనాల జాతర ప్రతి ఏటా జరుగుతుందని, గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం ఎంతో ఆర్భాటంగా,అట్టహాసంగాఅత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆషాడ మాస బోనాలు దశాబ్ది ఉత్సవాల నిర్వహణకోసం గతం కంటే ఏక్కువ నిధులను ఈసారి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించిందన్నారు. బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆనేక సమావేశాలు నిర్వహించడం జరిగిందని,బోనాల ఉత్సవాలను చాలా పడక్బందిగా నిర్వహించేందుకు జూన్,15న డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో బ్రాకెట్లో ఏమన్నా(ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.)లో రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశం,జూన్,20న హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులతో సమావేశం, జూన్,25న బల్కంపేట్‌లోని శ్రీ ఏల్లమ్మ అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో,జూన్,26వ తేదిన బేగంపేట హరిత ప్లాజాలో ఉన్నతాధికారులు,దేవాలయాల కమిటీ సభ్యులతో ఇతర దేవాలయాల కమిటీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. జంట నగరాల్లో ఏ ఏ తేదిల్లో అమ్మవారి దేవాలయాల్లో బోనాల ఉత్సవాలు నిర్వహిస్తారో,వాటికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని వాట్సప్ కరపత్రంద్వారా ,ఇతర మార్గాలద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆలయాల కమిటీ సభ్యులను కోరారు. రాష్ట్రంలో బోనాల ఉత్సవాలు ఈనెల 7వ తేదినుంచి ప్రారంభం అయి,ఆగస్టు,4వ తేదిన గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి ఆలయంలో కుంభ హారతితో బోనాల ఉత్సవాలు ముగుస్తాయన్నారు. రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ హైదరాబాద్ సంస్కృతి,సాంప్రదాయాలను రాష్ట్ర,దేశ వ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలను నిర్వహించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,తాను,రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డి. శ్రీధర్‌బాబు అధికారులను,స్థానిక దేవాలయాల కమిటీలను భాగస్వామ్యం చేసుకుంటూ బోనాల ఉత్సాలను విజయవంతం అయ్యేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా ఉత్సవాలను విజయవంతం కావాలంటే అందుకు స్థానిక ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ప్రత్యేకంగా వివిధ దేవాలయాల కమిటీ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. అంతేగాక బోనాల ఉత్సవ క్యాలెండర్ (కాఫీ టెబుల్ బుక్),ఈవెంట్ క్యాలెండర్,ఉత్సవాల పోస్టర్ ,బోనాల పండుగపై మామిడి హరికృష్ణ రాసిన పుస్తకం,బోనాల పండుగపై రాసిన పాట సి.డి.ని రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్‌లు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,ఎమ్మెల్యే దానం నాగేందర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజ రామయ్యర్,దేవాదాయ శాఖ,సమాచార శాఖ కమీషనర్ హన్మంత్‌రావు, హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జిల్లా అదనపు కలెక్టరు రెవెన్యూ ఈ. వెంకటాచారితోపాటు దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్లు,వివిధ దేవాలయాల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లకు బ్రోచర్లను పంపిణీ చేసిన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర ఉమెన్ సేఫ్ట్ వింగ్,ఎన్.ఎస్.ఎస్.(నేషనల్ సర్వీస్ స్కీమ్)లు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాట్ ట్రైనింగ్ ఓరియంటేషన్ ప్రొగ్రామ్‌కింద ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లకోసం ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్ట్ కార్యక్రమాన్ని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి బుర్రా వెంకటేశం,నగర సైబర్ క్రైమ్స్ ఉమెన్ అండ్ సేఫ్ట్ డి.సి.పి. దారా కవిత తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ శిక్షణ ఓరియంటేషన్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లకు సేఫ్ట్,కమ్యూనిటీ వెల్ఫేర్,ప్రొగ్రేసివ్ డెవలప్‌మెంట్,చైల్డ్ అబూస్,డ్రగ్ అబూస్,ట్రాఫిక్ ఇష్యూ,స్పై కెమెరాలు తదితర అంశాలపై ప్రత్యేకంగా వారికి తగిన అవగాహన కల్పిస్తారు.



సాయి రెడ్డి కాలనీ పోచమ్మ తల్లి వార్షికోత్సవాలా సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం , తోట ముత్యాలమ్మవార్ల కు పూజలు నిర్వాహ్యించిన కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె వెంట మల్లేష్ గౌడ్, వి. ఎన్. రాజు, యాదగిరి గౌడ్, శరణగారి అరుణ్, శోభన్, జావీద్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## ఏబిసిడి వర్గీకరనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పోరాటం : ముక్కెర్ల లాలయ్య



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మాదిగలకు జనాభా ప్రాతిపదికన 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ నాయకులు ముక్కెర్ల లాలయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి నగర్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడే సంజీవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం మాదిగలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, ఇతర అవకాశాలను భారత రాజ్యాంగం కేటాయించిన రిజర్వేషన్ల ప్రాధిపదికన అందించాలన్న సంకల్పంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపడుతున్న పోరాటం న్యాయపరమైందన్నారు. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో వికలాంగులు వృద్ధులు పొందుతున్న పెన్షన్లతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ పోరాటం సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. అధికార ప్రభుత్వాలు తమ ఉనికిని చాటుకునేందుకు మాదిగలను కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుందే తప్పా వారికి చెందాల్సిన సంక్షేమ పథకాలను ఇతర అవకాశాలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్లమెంటులో ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి 12శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన మాటకు కట్టుబడిగా ఉండేలా వచ్చే పార్లమెంటు సమావేశాలు ఏబిసిడి వర్గీకరణ ఆమోదించి అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు సాగాలని, మాదిగల ఆత్మగౌరవాని, ఆత్మస్థైర్యాన్ని పరీక్షించరాదని హితవు పలికారు. గత ప్రభుత్వాలు మాదిగల ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కాయాని ఇదే కనుక పునరావృతమైతే మాదిగల తిరుగుబాటు కొత్తేమీ కాదని హెచ్చరించారు. ఏబిసిడి వర్గీకరనే అంతిమ లక్ష్యంగా సాగుతున్న ఉద్యమంలో మాదిగలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా మేడ్చల్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు జి. మల్లికార్జున్ ఎం.శ్రీను, బీ ఆర్ ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబ శివా రెడ్డి, కేసీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు జలగం చంద్రయ్య, కార్యకర్తలు భారతి, లక్ష్మి, జహంగీర్, ఉప్పలయ్య, ఏం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుషి ఆరంగేట్రం అదిరింది





మాదాపూర్,మేజర్ న్యూస్ : సంగీత సప్తస్వరాలకనుగుణంగా నృత్య కదలికలతో ఆరుషి నాగభైరవ కూచిపూడి ఆరంగేట్ర నృత్య ప్రదర్శన ఆధ్యాంతం ఆకట్టుకుంది. ఆదివారం మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో ప్రముఖ నాట్య గురువులు నీలిమ గడ్డమణుగు సమక్షంలో ఆరుషి కూచిపూడి ఆరంగ్రేట్ర ప్రదర్శన చేసింది. ప్రదర్శనలో విఘ్నేశ్వరుని ప్రార్ధనతో ప్రారంభించి.. లింగాష్టకం, భామా కలాపం, తరంగం, అన్నమాచార కీర్తన, తిల్లాన, గోవింద నామాలను కూచిపూడి నృత్యరూపకంలో ప్రదర్శించిన తీరు విచ్చేసిన సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రదర్శనకు పలువురు ప్రముఖులు హాజరై ఆరుషిని ప్రత్యేకంగా అభినందించారు.

### కమలానగర్‌లో వనస్థలిపురం తూర్పు

## కాలనీల వాసుల సమావేశం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కాలనీలవాసులు పలు సమస్యలను అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వనస్థలిపురం రైతు బజార్ వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన పూలు, పండ్లు, మాంసాహార దుకాణాల మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అక్రమ వ్యాపారాల వల్ల రహదారి ఇరుకుంగా మారి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గత మూడు నెలల క్రితం వనస్థలిపురంనకు వచ్చి వెలుతున్న బాగ్యలతకు చెందిన దంపతులు రైతు బజార్ వద్ద ప్రమాదానికి గురయ్యారని ఈ ప్రమాదంలో బస్సు ఢీకొని మహిళ మృతి చెందిందని గుర్తు చేశారు. కాలనీలలో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తద్వారా దోమలు, ఈగలు వృద్ధి చెందిరోగాల బారిన పడుతున్నామని కాలనీల వాసులు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీల వాసుల కోరిక మేరకు రైతు బజార్ వద్ద సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. చిరు వ్యాపారులతో చర్చించి తగు పరిష్కారం చేస్తామన్నారు. కాలనీలలో సిసి కెమెరాల కోసం గతంలో 7 కోట్ల రూపాయలు కెటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య, ట్రాఫిక్ ఎసిపి నవీన్, వనస్థలిపురం ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, ఎస్.ఐ ఏడుకొండలు, జె.ఎ.సి సభ్యులు దీపావళి శ్రావణ్‌కుమార్, గుత్తా లక్ష్మారెడ్డి, బాదం శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, నర్సింహ్మారావు, జగన్‌మోహన్, దీపావళి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### నేరాల అదుపులో పోలీసులే కాదు...

## ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, ఎస్సైలు సతీష్ రెడ్డి, నాయుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మక్సూద్ అలీ, కర్నెకంటి మల్లేష్, దేగా కృష్ణమూర్తి, శ్రీశైలం, బండారు వరప్రసాద్ ( ప్రెసిడెంట్) జన్ను లక్ష్మణరావు ( జనరల్ సెక్రటరీ), కాట సతీష్ రాంప్రసాద్, సత్యనారాయణ, సురేందర్, రామకృష్ణ, ఎల్లప్ప, ఆనంద్, సరోజ, అముల సతీష్, పద్మ, లక్ష్మి నర్సయ్య, కుమార్, మహేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్ ఓటీటీ 3 'వీకెండ్ కా వార్'లో సాయి కేతన్ రావుకి మద్దతుగా నిలిచిన శివంగి

### - చంద్రికా దీక్షిత్ ఆరోపణలపై గట్టి సమాధానం - సాయి తల్లి సంగీత సేగు భావోద్వేగ పోస్ట్



హైదరాబాద్, మేజర్ న్యూస్:బిగ్ బాస్ ఓటీటీ 3 'వీకెండ్ కా వార్'లో సాయి కేతన్ రావుకు మద్దతుగా తన బెస్ట్ ఫ్రెండ్ శివంగి ఖేద్కర్ రప్పాడించేశారు. వడాపావ్ గర్ల్ చంద్రికా దీక్షిత్ సాయి కేతన్ రావుపై చేసిన ఆరోపణలపై కడిగి పారేశారు. సాయి పాజిటివ్ వేలో అన్న మాటలను నెగిటివ్ వేలో ప్రొజెక్ట్ చేయడాన్ని తప్పుబట్టారు. ఇది సరైన విధానం కాదని, ప్రతీది జనం చూస్తున్నారన్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని హితబోధ చేశారు. చేయి నొప్పిగా ఉందని నీవు అంటే, దానికి మసాజ్ చేయమంటావా? అన్న విషయాన్ని చిలువలు పలువలు చేయడం భావ్యం కాదన్నారు. ఏదైనా ముఖం మీద చెప్తానన్న నీవు ఈ విషయాన్ని నీవు నేరుగా సాయి కేతన్ రావుకి చెప్పాల్సిందని, అలా కాకుండా, హౌస్‌లోని ఇతర సభ్యులతో చర్చించడం, అది బయట మీ పీఆర్ టీమ్ నెగిటివ్ వేలో సాయి కేతన్ రావుని ప్రొజెక్ట్ చేయడం సరైన చర్య కాదన్నారు. ఈ విషయంపై హోస్ట్ అనిల్ కపూర్ కూడా సాయి కేతన్ రావు వైపే నిలబడ్డారు. సాయికి మద్దతుగా మాట్లాడారు.

హైదరాబాద్‌లో ఉంటున్న సాయి తల్లి సంగీత సేగు భావోద్వేగానికి గురయ్యారు. చంద్రికా దీక్షిత్ సాయిపై చేసిన ఆరోపణలపై మనో వేదనకు గురయ్యారు. సాయిని చిన్నప్పటి నుంచి ఉన్నత విలువలతో పెంచానని తెలిపారు. ఆమె తన భావోద్వేగ పోస్ట్‌లో చంద్రికా చర్య హృదయాన్ని కలచి వేసిందన్నారు. సాయిని చెడుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సబబు కాదన్నారు. ఈ



విషయంలో సాయికి మద్దతుగా నిలిచిన శివంగిని అభినందిస్తున్నానని పేర్కొన్నారు. సాయికి నిజమైన ప్రాణ స్నేహితురాలు అనిపించుకుందన్నారు. ఆమె ధైర్యంగా సాయి పక్షాన నిలబడిందన్నారు. మీ ఇద్దరి స్నేహ బంధం చాలా గొప్పదన్నారు. బిగ్ బాస్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ షో కేవలం రియాలిటీ షో, ఎంటర్‌టైన్‌మెంట్ షో మాత్రమే కాదని, అంతకు మించి అన్నారు. ఆ విలువలను కాపాడాలన్నారు

## భారతదేశపు మొట్టమొదటి మొబైల్ యాప్‌ను ప్రారంభించిన 'మై ఐటీ రిటర్న్'



సోమాజిగూడ/మేజర్ న్యూస్:భారతీయులు తమ ఆదాయపు పన్ను రిటర్న్ లను దాఖలు చేయడాన్ని స్కోరిడోవ్ సులభతరం చేసింది. ఈ యాప్ వెనుక ఉన్న వినూత్న శక్తి విప్లవాత్మకంగా రూపొందించిన తమ సరికొత్త మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఈ వినూత్న యాప్ భారతదేశంలోనే మొట్టమొదటిది. వినియోగదారులు ఎలాంటి భౌతిక పత్రాలను అప్‌లోడ్ చేయన వసరం లేకుండా వారి స్మార్ట్ ఫోన్‌ల నుండి నేరుగా పన్నులను ఫైల్ చేయడానికి వీలు కల్పిస్తుంది. మునుపటి కంటే వేగంగా, మరింత సమర్థవంతంగా చేస్తుంది.పన్ను ఫైలింగ్‌లో గేమ్-ఛేంజర్ మై ఐ టి రిటర్న్

యాప్ పన్ను రిటర్న్ ఫైలింగ్‌ను నిర్వహించే విధానాన్ని మారుస్తోంది. ఈ యాప్ వినియోగదారుని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. రాతపని ఇబ్బందులను తొలగిస్తుంది. స్మార్ట్ ఫోన్‌లో కేవలం కొన్ని ట్యాప్‌లతో, తమ ఇల్లు లేదా ఆఫీసు నుండి పన్ను రిటర్న్ ను పూర్తి చేయవచ్చనీ తెలిపారు.

స్కోరిడోవ్ వ్యవస్థాపకుడు సాకార్ యాదవ్, ఈ కొత్త యాప్ గురించి మాట్లాడుతూ, "ఈ సంచలనాత్మక యాప్‌ను భారతదేశానికి పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ యాప్ లో పన్ను దాఖలును సులభంగా, సురక్షితంగా, సమర్థవంతంగా చేయడమే మా లక్ష్యం. వినియోగదారు డేటా భద్రతను నిర్ధారిస్తూ, వారికి సాధ్యమయ్యే గరిష్ట వాపసును అందిస్తూ మొత్తం ప్రక్రియను సులభతరం చేసే విశిష్ట పరిష్కారాన్ని ఇది అందిస్తుంది. రాబోయే రోజుల్లో భారతీయు లు తమ పన్ను దాఖలు చేసే విధానాన్ని ఈ యాప్ పూర్తిగా మారుస్తుందని మేం నమ్ముతున్నాం" అని అన్నారు.కేవలం రూ.99 లకే సరసమైన పన్ను ఫైలింగ్!

నాణ్యమైన పన్ను సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి తాము కట్టుబడి ఉన్నామని యాప్ తయారీదారులు స్కోరిడోవ్ తెలిపింది. అందుకే ఈ యాప్ ద్వారా కేవలం రూ.99కే ట్యాక్స్ ఫైలిం గ్‌ను అందిస్తోంది. పన్ను చెల్లింపుదారులపై పడే అనవసరమైన ఆర్థిక భారాన్ని తొలగించడం దీని ఉద్దేశం. అదే సమయంలో వారు అత్యుత్తమ సేవలను అందుకుంటారు.

ఇ-ఫైలింగ్‌లో మార్గదర్శిగా ఇది కచ్చితత్వం, సామర్థ్యంతో, అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా బలమైన ప్లాట్‌ఫామ్‌ను నిర్మించింది. అధికారికంగా భారతదేశ ఆదాయపు పన్ను శాఖచే గుర్తించబడింది. కాబట్టి వ్యక్తిగత, ఆర్థిక సమాచారం సురక్షితంగా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించబడుతుందని హామీ ఇవ్వవచ్చు.

# నిర్మాణరంగా కార్మికుల 'చలో హైదరాబాద్'

### - తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దీర్ఘకాలికంగా పెండింగ్ లోఉన్న నిర్మాణరంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా 3 వ మహాసభల ముగింపు సందర్భంగా హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఆదివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడారు. రెండు రోజులపాటు జరిగిన యూనియన్ హైదరాబాద్ జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిశాయని, ఈ మహాసభలు నూతన కమిటీని ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. అధ్యక్షునిగా చెట్టుకింది శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా మొహమ్మద్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా కె. కాశయ్య, కె. గణేష్, ఎస్కె. మఖ్బూల్, హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా కమతం యాదగిరి, సహాయ కార్యదర్శులుగా నాగరాజు, ఎన్. నరసింహ, ఎండి. షరీఫ్, కోశాధికారిగా జి. శ్రీనివాస్ తోపాటు 35 మందిని సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా మహాసభ ఎన్నికుందని మారగోని ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను గత ప్రభుత్వం కాజేసిందని, ఆ నిధులను రాబట్టి తిరిగి బోర్డు లో జమ చేసి కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. నిర్మాణ కార్మికులకు కొత్త గుర్తింపు కార్డులను జారీ చేయాలనీ అలాగే కార్మికుల అడ్డాల వద్ద అన్ని వసతులతో కూడిన షెల్టర్ లను నిర్మించాలని కోరారు. 60 సంవత్సరాలు దాటినా ప్రతి కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించి, ప్రమాదంలో మరణించిన వారికీ రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలు, వివాహ కనుక 1 లక్ష కు పెంచి ఆదుకోవాలన్నారు. పిల్లల చదువులకు స్కాలర్ షిప్ లను అందించాలని మారగోని ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.



ఆన్‌లైన్, సోసల్ మీడియా సాక్షంగా మన బతుకులు నిసిగ్గుగా బహిర్గమవుతున్న వైనాన్ని కవి ' ఆర్ద్ర ' -సికింద్రాబాద్ ఇలా స్పందించారు.....ఈ అపరిచిత లోకంలో భావోద్వేగాల జాడ లేదు. మనుషులున్నప్పుడు అనివార్యమైన జీవనంలో అంతా స్వీయ ప్రయోజనాలేగా! కరోనానే సత్యం..అదే పద్ధతులు లోన..కానీ బైట మనం వేరు..ఇప్పుడు ఆన్‌లైన్‌లో జరుగుతుందీ ఇదే...అందుకే అలవాటు పడ్డాం..ఎవ్వరూ ఎవ్వరికీ ఏమీ కారు..దుఃఖాలు, సంతోషాలు తెరపై కదిలే బొమ్మలే..నిజంగా లోకాన్ని నడిపిస్తున్న నోట్లు మాయమై అవీ ఆన్‌లైన్ అయిపోయాయి..మాటాలేదు...మనుషులూ లేరు..కదిలే బొమ్మలే ఇప్పుడు ..ఆన్‌లైన్‌కు వేలాడుతున్నవి మన బతుకులు!!-'ఆర్ద్ర'/సికింద్రాబాద్

ఃముషీరాబాద్,మేజర్‌న్యూస్

## శివకృష్ణ 'సముద్రం' కవిత్వం ఆవిష్కరణ...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః శివకృష్ణ కొక్కుల రచించిన 'సముద్ర నానీలు' కవిత్వం పుస్తకావిష్కరణ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కవిత్వం ఎంతో ఫ్రెష్‌గా ఉందని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ప్రొ.ఎన్.గోపీ ఈ కవిత్వాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. విశాఖలో జాబ్ చేస్తున్న శివ మనసునిండా సముద్రం నిండి అక్షరాల్లో ఒదిగిందని కవి గోపీ ప్రశంసించారు. ఈ కవిత్వంలో జీవన తాత్వికత ఉందన్నారు. మొబైల్ యాప్ యువర్ కోట్ 2018 పరిచయంతో కవిత్వం తలుపులు తెరుచుకున్నాయని తన ప్రస్థానాన్ని కవి శివ వివరించారు. అలల పాదాలకు సంకెళ్ళేసారు ఎంత గింజుకున్నా తీరం దాటట్లే(పే9),చల్లగా ఉండమని దీవిస్తుంది నా పాదాలను తాకుతూ సంద్రపు అల(పే16),తడిసిన నింగి కురులను తుడిచే ఏడు రంగుల టవల్ హరివిల్లు(పే23),వెన్నెల సిరప్ తాగుతుంది జాబిలి అమావాస్య జబ్బుకి విరుగుడుగా(పే43),పాలపుంతలో అప్పుపీడనం నేలపై కురిసింది నక్షత్రాల వర్షం(పే60),పుస్తకం ప్రతిరోజూ విచ్చుకుంటుంది ఆ పరిమళం ఎప్పటికీ వాడిపోదు(పే79),సూర్యుడు సముద్రం ఒడిలో నిదరోయాడు ఎర్రని దుప్పటి కప్పుకుంటూ(82)..ఇలా కొక్కుల శివ కవిత్వం ఎంతో సౌందర్యాన్ని మనసుకు హాయిని ఇచ్చేలా ఉందని వక్తలు కొనియాడారు. ఓయూ ప్రొఫెసర్ డా.సూర్యధనుంజయ్ కవిలోని ప్రతిభను ప్రశంసించారు. కుటుంబసభ్యులు,మిత్రులు, సినిమా యువ అభిమానులు హాజరయ్యారు.కవిని ఆత్మీయంగా అభినందించారు.

## వృద్ధుల,మహిళల సేవకోసం 'తెలంగాణస్త్రీసేవాసంస్థ' ఆవిర్భావం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః బాగ్‌లింగంపల్లి, సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ స్త్రీసేవా సంస్థ ఆవిర్భవించింది. వ్యవ స్థాపక అధ్యక్షులుగా కవయిత్రి సమాజసేవకురాలు డా.శోభాపేరిందేవి వ్యవహరిస్తున్నారు. మూడుతరాల స్త్రీలను ఈ సంస్థలో చేర్చి స్త్రీ చైతన్యానికి, ఆరోగ్యానికి మార్గదర్శనం చేస్తుంది ఈ సంస్థ అని భీమన్నసాహితీనిధి వ్యవస్థాపకురాలు, లలిత సంగీత గాయని హైమవతి భీమన్న అన్నారు.ఎస్‌పీఆర్ పి.రామచంద్రయ్య(అధ్యక్షులు,సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్) మాట్లాడుతూ ఎంతో సేవలు అందించిన అనంతరం అనుభవంతో నిజమైన లబ్ధిదారులకు సేవలు అందించేందుకు ఈ సంస్థను రావడం అభినందనీయమని పేర్కొన్నారు. వి.యత్రేంద్రయాదవ్, 'అభినందన' డా. ఇ.భవాని, డా.బి.వెంకట్‌రాంరెడ్డి, డా.పి.మంగళ, డా.ఏవీరావు, ఇ.ప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీరామ్మూర్తి,బి.లక్ష్మి,డి.లలిత అతిథులుగా పాల్గొన్నారు.8కి పైగా వృద్ధుల అనాధల సంక్షేమం కోసం కృషిచేస్తున్న స్వచ్ఛంధసంస్థల ప్రతినిధులకు , అనారోగ్యంతో బాధపడుతున్న వారికి 10వేలు, 5వేలే, 2వేలు, టీవీ -నగదులను నూతన సంస్థ అందించి ప్రశంసలు అందుకుంది. జీ.భ్రమరాంభ, డీ.హేమలత, సంధ్య, డీ.శైలజ-కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. మాతృశ్రీ ఓల్డేజ్ హోం,అనాధ అభాగ్యులు శరణాలయం ప్రతినిధులు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వనస్థలిపురం సురభి థియేటర్‌లో ఆషాడ మాస శతాబ్ది బోనాల ఉత్సవాలు

## 9 నుంచి 14 వరకు నాటకోత్సవాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని సురభి థియేటర్‌లో శ్రీ వినాయక నాట్య మండలి (సురభి ) వారిచే ఈ నెల 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు ఆషాడ మాస శతాబ్ది ఉత్సవాల నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆర్. వేణుగోపాల్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మదాయ శాఖ వారి సంయుక్తంగా నిర్వహించే ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ఐ.టి శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గౌరవ అతిథులుగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, టూరిజం సాంస్కృతి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణి ప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ కమీషనర్ యం. హనుమంతరావు, సురభి సంస్థ సలహాదారులు డా. కె.వి రమణాచారి, హైదరాబాద్ కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరిక్రిష్ణలతో పాటు స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కె. లక్ష్మయ్య, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్‌లు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ నాటకోత్సవాలకు కవులు, కళాకారులు, కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని తద్వారా కళాకారులను ప్రోత్సహించాలని ఈసందర్భంగా నిర్వహకులు ఆర్. వేణుగోపాల్‌రావు కోరారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభయిన

# గోల్కొండ బోనాల













సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న ఆషాడ మాసం బోనాలను ప్రజలకు మరింత కనువిందును కలిగించేలా అమ్మవారి ఉత్సవాలను భారీ ఏత్తున నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. చారిత్రాత్మకమైన గోల్కొండ కోటలో కొలువైన చారిత్రాత్మకమైన శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి ఆషాడ మాస బోనాల మహోత్సవాలు ఆదివారం మధ్యాహ్నం లంగర్ హౌజ్ చౌరస్తాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,రాష్ట్ర మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్,గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మిడిప్యూటీ మేయర్ మోతే శ్రీలత,ఏమ్మెల్యే దానం నాగేందర్,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డితోకల్సి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా తొట్టెల,రథం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని బోనాల ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి బోనాల ఉత్సవాల్లో అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించే అవకాశం ఓ మహిళగా తనకు లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రజలందరు సుఖ సౌకర్యాలతో,ప్రశాంత వాతావరణంలో అమ్మవారికి బోనాలు సమర్పించుకుని ఇళ్ళకు చేరుకునేలా దఫా,దఫాలుగా సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా,ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా పోలీసు శాఖను ఆదేశించడం జరిగిందన్నారు. రెప్పపాటులో కరెంటు పోకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖను ఆదేశించడం జరిగిందని,బ్యారికేటింగ్,నీటి సౌకర్యం,వైద్య సేవలుకూడ అందించేందకు సంబంధిత శాఖలను ఆదేశించడం జరిగిందన్నారు. గతంలో నిర్వహించిన బోనాలను మరిపించేవిధంగా ఘనంగా నిర్వహించేలా ఏర్పాటు చేసేందుకు గతంలో కంటే 10శాతం నిధులు పెంచి దేవాలయాలకు అందించడం జరిగిందని, ఏలాంటి ఇబ్బందులుగాని,ఏచిన్న అవంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో భక్తులు అమ్మవారికి బోనాలను సమర్పించి,తిరిగి వారికి ఇంటికి వెళ్ళేలా ప్రజలకు సహకరించాలని పోలీసులను సూచించడం జరిగిందన్నారు. రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ గత నెల రోజులుగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులతో అనేక సమావేశాలు నిర్వహించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారు ప్రత్యేకంగా హైదరాబాద్ సంస్కృతి,సంప్రదాయాలకు అద్దంపట్టేలా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడి అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా పోతరాజులతోకల్సి నృత్యం చేశారు. శివసత్తుల పూనకాలు,డప్పుచప్పుళ్లు,పోతరాజుల విన్యాసాలతో కొండపైకి తొట్టెల రథం ఊరేగింపు కార్యక్రమం జరిగింది. అనంతరం రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్‌లుకల్సి సికింద్రాబాద్‌లోని శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యార్,దేవాదాయ శాఖ కమీషనర్,హన్మంత్‌రావు,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,నగ ర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి,నగర అదనపు పోలీసు కమీషనర్లు,జాయింట్ సి.పి.లు,డి.సి.పి.లు, మాజీ ఎం.పి. వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,దళిత రత్న అవార్డు గ్రహీత రాజు వస్తాద్, దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణ, అసిస్టెంట్ కమీషనర్ బాలాజీ,డివిజన్-2 ఇన్‌స్పెక్టర్ బి. సురేఖ ఆలయ కమిటీ కార్యనిర్వాహణాధికారి రాజు కోవెల,కాంగ్రెస్,బి.జె.పి.,బి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన పలువురు నేతలు,బోనాల ఉత్సహ కమిటీ చైర్మన్ కాంత అర్వింద్ మహేష్‌కుమార్,పీస్ కమిటీ సభ్యులు,పలువురు ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,రెవెన్యూ అధికారులు, వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు,ఆర్ అండ్ బి. అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు,జల మండలి అధికారులు,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.,ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







కాప్రా,మేజర్ న్యూస్ : అంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబును అదివారం ప్రముఖ సంఘ సేవకులు, జీనియా హస్పటల్ చైర్మన్ మన్నె సుబ్రమణ్యం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యదిక మెజారిటీతో విజయం సాధించటం తన కెంతో గర్వంగా ఉందని మన్నె సుబ్రమణ్యం అనందం వ్యక్తం చేశారు.

## శ్రీ రామ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో చ్రర జైపాల్ఎడ్డి ప్యానల్ విజయం

### అధ్యక్షులుగా చ్రర జైపాల్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరధిలోని మన్సూరాబాద్ డివిజన్ శ్రీ రామ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో చ్రర జైపాల్‌రెడ్డి ప్యానల్ విజయం సాధించింది. ఆదివారం జరిగిన కాలనీ ఎన్నికల్లో అధ్యక్షులుగా చ్రర జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డక్యా నాయక్, కొత్త రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొడిగ స్వామిగౌడ్, కార్యదర్శిగా పి. శరత్ చంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పాండు, వై. సతీష్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మంగ అరుణ్, సిహెచ్ శివలింగం, కోశాధికారిగా ఎం. వెంకటరెడ్డి, క ల్చరల్ సెక్రటరీగా నల్ల రాము, టి. రామలింగం, కార్యవర్గ సభ్యులుగా ఆర్. తిరుమల్‌రెడ్డి, నాగిరెడ్డి, పరిపూర్ణాచారి, బి. బుచ్చయ్య, బి. దయానంద్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చ్రర జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత కాలనీలో ఎన్నికలు జరిగాయని, కాలనీ అభివృద్ధితో పాటు కాలనీ వాసుల సంక్షేమం కోసం నూతన కమిటి ముందుకు సాగు తుందన్నారు. తమపై నమ్మకంతో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నందుకు కాలనీ కార్యవర్గం మొత్తం ఐకమత్యంతో కాలనీ వాసుల సహకారంతో కాలనీని అన్ని విదాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతామని తెలిపారు. ప్రజా ప్రతిని ధులు, అధికారుల సహాయ సహకారాలతో కాలనీ అన్ని విధాలుగా అబివృద్ధి సాధి స్తుందని ఈ సందర్భంగా కాలనీ కార్యవర్గ సభ్యులరు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించాలి

▶▶ సీఎస్ఆర్ కార్యక్రమంలో టీసీపీ వేవ్ ప్రతినిధులు ▶▶ 50 మందికి కృత్రిమ కాళ్ల అందజేత ▶▶ వీల్ చైర్లు, మూడు చక్రాల సైకిళ్లు, కాలిపర్స్, వాకర్లు పంపిణీ









హైదరాబాద్,మేజర్ న్యూస్: దివ్యాంగులు కూడా మన సమాజంలో అందరితోపాటు సమాన ఆవకాశాలు పొందాలని, అందుకోసం వారిని ఆదుకునేందుకు సహృదయులు ముందుకు వస్తే దివ్యాంగులు ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని టీసీపీ వేవ్ సంస్థ యాజమాన్య ప్రతినిధి పవన్ గాది తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించి దివ్యాంగుల జీవితాల్లో మార్పు తేవాలన్నది తమ లక్ష్యమని ఆయన అన్నారు. కృత్రిమ అవయవాల ద్వారా ఇక్కడికొచ్చిన దివ్యాంగులు పూర్తిస్థాయి ఆత్మవిశ్వాసాన్ని పొందగలిగారని, ఇక్కడ అమర్చిన ప్రతి ఒక్క అవయవం వాళ్లందరి సామర్థ్యాలను మరింతగా వెలికితీసేలా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమం అందించిన స్ఫూర్తితో మరింతమంది దివ్యాంగుల జీవితాలను మార్చగలమన్న నమ్మకం తమకు కుదిరిందని ఆయన అన్నారు. శ్రీ భగవాన్ మహావీర్ వికలాంగ సహాయతా సమితి ఆధ్వర్యంలో గుర్తించిన 50 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళు ,, వీల్‌చైర్లు, మూడుచక్రాల సైకిళ్లు, హ్యాండ్ కిట్లు, కాలిపర్స్, వాకర్ల లాంటివాటిని టీసీపీ వేవ్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అందించారు. కింగ్ కోఠి లోని ప్రభుత్వాసుపత్రి లో ఆదివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ స్వప్న వాయువేగుల మాట్లాడుతూ, పారాలింపిక్స్ లాంటి క్రీడల్లో భారతీయులు ఎంతో ప్రతిభ చూపిస్తున్నారని.. దివ్యాంగులకు కొంత సాయం అందించగలిగితే వాళ్లు సమాజంలో అందరితో సమానంగా ముందుకొచ్చి,గౌరవప్రదమైన జీవితం గడపగలరని అన్నారు. నిరుపేద నేపథ్యం నుంచి వచ్చిన ఈ 50 మంది సొంతంగా పరికరాలు సమకూర్చుకునే స్థితిలో లేనందున వారిని ఆదుకోవాలని శ్రీ భగవాన్ మహావీర్ వికలాంగ సహాయతా సమితి తమను సంప్రదించగానే వెంటనే ముందుకు వచ్చామని ఆమె తెలిపారు. సమితివారే స్వయంగా ఈ కృత్రిమ అవయవాల ను తయారుచేసి ఇవ్వడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో 500 మంది దివ్యాంగులకు ఈ తరహా కృత్రిమ అవయవాలు, వీల్ ఛైర్లు, వాకర్లు అందజేస్తామని తెలిపారు. శ్రీ భగవాన్ మహావీర్ వికలాంగ సహాయతా సమితి సహకారంతోనే తాము ఇదంతా చేయగలుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంకా ఫిక్కి ఐటీ ఛైర్మన్ మోహన్ రాయుడు, సీనియర్ పాత్రికేయుడు, రాజకీయ విశ్లేషకుడు డాక్టర్ సూరావర్ఝుల రాము, డీసీఎస్ఐ సీఈఓ డాక్టర్ శ్రీరామ్ ,ప్రముఖ రుమటాలజిస్టు డాక్టర్ హమీద్ హుస్సేన్, సలహాదారు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభించిన డిప్యూటి మేయర్ శ్రీనివాస్





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని పట్టణ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. డిప్యూటి మేయర్ సొంత నిధులు రూ. 2 లక్షలతో జవహర్‌నగర్‌లోని 8వ డివిజన్ పాపాయ్యనగర్‌లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను సీనియర్ నాయకులు దొంతగాని కోటేష్‌గౌడ్, కార్పోరేటర్లు గొడుగు వేణుముదిరాజ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు.
ఈసందర్భంగా డిప్యూటి మేయర్ మాట్లాడుతూ...పట్టణ ప్రజలకు కావల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేశ్తున్నామన్నారు. కాలనీలలో ప్రజలు ఎదుర్కోంటున్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు రుపొందిస్తున్నామని తెలిపారు. కార్పోరేషన్‌లో సరిపడ నిధులు లేనందున తన సొంత నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేయిస్తున్నానని పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రంగ శ్రీమన్నారయణగుప్త, గుండ్రాతి కృష్ణగౌడ్, బాలు, నర్శింహులు,భారతి, పద్మ, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## ఎరుకల జాతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలవాలి

### తెలంగాణ ఆదివాసి ఎరుకల ( ఏకలవ్య )సంఘం నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎరుకల జాతిని దత్తత తీసుకొని తమ సంక్షేమానికి అండగా నిలవాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల ( ఏకలవ్య) సంఘం రాష్ట్ర అధ్యక్షులులోకీని రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కుతాటి రవికుమార్, ఎరుకల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీరాం సదానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఏకలవ్య కార్పొరేషన్ కు రానున్న బడ్జెట్లో రూ. 500 కోట్లు కేటాయించి, తమ పిల్లల విద్య ఉపాధి అవకాశాలకు వినియోగించాలని కోరారు. జాతిలో అనుభవం ఉన్న పెద్దలను కార్పొ రేషన్ చైర్మన్, డైరెక్టర్లగావెంటనే నియమించాలని అన్నారు. పందుల సొసైటీలకు ప్రభుత్వం భూమిని కేటాయించాలని చెప్పారు. ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రులు మారుతున్న తమ జాతి తలరాతలు మారడం లేదని ఆవేదన చెందారు. గత ప్రభుత్వ హయాంలో తమకు న్యాయం జరగలేదని అన్నారు. నిజాంపేటలో నిర్మించిన ఎరుకుల ఆత్మగౌరవ భవనానికి ప్రహరీ లేక రక్షణ కరువైనందున, ప్రస్తుత ప్రభుత్వం ఐదు కోట్ల నిధులను కేటాయించి భవనాన్ని రక్షించాలని కోరారు. 1976లో ఎరుకల జాతిని ఇందిరమ్మ ఎస్టీలగా గుర్తించి తమ అభివృద్ధికి అండగా నిలిచిన విషయం ప్రస్తుత ప్రభుత్వం గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే తమకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎరుకల జాతిని దత్తత తీసుకొని వెనుకబడ్డ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని లోకిని రాజు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శిలు మొగిలయ్య ,సాయి, కూతాటి ఎల్లయ్య, సలహాదారులు యాదయ్య ,సంజీవ్, మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, స్థానికంగా ఎలాంటి సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే.. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల శాశ్వత పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 12వ డివిజన్ శ్రీ సాయినాథ్ నగర్ కాలనీ వాసులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ నగర్ కాలనీ సభ్యులు చీఫ్ అడ్వైసర్ నరసింహ రెడ్డి, ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, లక్ష్మి నారాయణ, శ్రీనివాసరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కలిసికట్టుగా ఉంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘాలు కలిసికట్టుగా ఉంటూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 132 జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్ కాలనీ ఫేస్ -2 కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులు కలిసికట్టుగా పనిచేస్తూ.. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు వారదులుగా ఉండి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు జయం చారి, ఉపాధ్యక్షులు ఏ. లక్ష్మం నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రావణ్, కోశాధికారి రాజేందర్, సంయుక్త కార్యదర్శి పరంకుశం నాయుడు, కార్యనిర్వాహ కార్యదర్శిలు సుభాష్, తిరుపతి రెడ్డి, దుర్గారావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకారులను మరింత ప్రోత్సహించాలి : నాగ భార్గవి

### సత్యసాయిలో జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శన ఆరంభం





హైదరాబాద్, మేజర్ న్యూస్ : శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శన ఆదివారం నాడు యూట్యూబర్, ఫన్ బకెట్ నాగ భార్గవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు ప్రతి ఒక్కరూ చేనేత ను మరింత ఆదరించాల న్నారు.నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 14వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

సూర్య

సోమవారం
8 జూలై 2024

# సురక్షితమైన నీటిని ప్రజలకు అందించడం అభినందనీయం

## గుల్మోహర్ పార్క్ లో ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గల్మహర్ కాలనీ పార్క్ లో హెచ్ఎస్బీసీ ఇండియా, ది సోషల్ ల్యాబ్ యునైటెడ్ వే ముంబై వారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ సాయి బాబా లు ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుల్ మోహర్ పార్క్ లో బోర్ వాటర్ ను శుద్ధిచేసి కాలనీ అవసరాలకు వాడుకునేందుకు వీలుగా పార్క్ కు వచ్చే వారి కోసం దాహార్తి తీర్చడానికి ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కాలనీ పార్క్ లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణంలో నివసిస్తున్నారు అని, ఎంతో మందికి ప్రేరణ గా నిలిచారు అని , బోర్ నుండి వచ్చే నీటిని ఆర్ ఓ ప్లాంట్ ద్వారా మంచి నీటిగా శుద్ధి చేసి కాలనీ అవసరాలకు వాడుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎల్ సంస్థ ప్రతినిధి కాశీ విశ్వనాథం, యూబీడి డైరెక్టర్ విక్రమ్ చంద్ర , మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్ , గుల్ మోహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం , గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ రఘు రాము, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ చారి, సభ్యులు పెంటోజి, శేఖర్ రావు, రాణి విక్టోరియా, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీధర్ రెడ్డి, కృష్ణ చారి, చలమరెడ్డి , నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు రామచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, సీనియర్ నాయకులు నరసింహ రావు, ప్రభాకర్, రమేష్, రంగస్వామి, విష్ణు, సురేష్, చిన్న, శివ రాజు, శ్రీను, యాదయ్య, నర్సింగ్ రావు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం : కె.పి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 సూరారం డివిజన్ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్ వాసులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కాలనీలో నెలకొని ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్లో మౌలిక వసతులైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులకు వ్యయ ప్రణాళికలను అధికారుల రూపొందించారని త్వరలోనే పనులకు శ్రీకారం చుడతామన్నారు. అంతేకాక నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ నేచర్ స్పెస్ వెంచర్ వాసులు నేటి ఈనాడు ఎడిటర్ కళ్యాణ్ రాజు, అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, పవన్, మూర్తి, తిరుపతి గోపాల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, భాస్కర్, యోగేందర్, రవి తేజ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగూడా కట్ట మైసమ్మ నూతన ఆలయ కమిటీని సన్మానించిన బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్ చిలకలగూడా కట్ట మైసమ్మ పోచమ్మల దేవాలయాలకు నూతన గుడి చైర్మన్ గా నియమితులైన గుంటి కృష్ణ మరియు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులను మరియు గుడి యొక్క హక్కు దారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఈ నెల 28వ తేదీ బోనాల జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి గుడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె. దేవేందర్ యాదవ్, జగన్ రెడ్డి, తిరుమల చార్యలు, రవిశంకర్, చోట ప్రభు, రాజు, యాదగిరి, బట్టల శ్రీను మరియు గుడి యొక్క హక్కుదారులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా, వీర శైవా సమాజం నూతన కమిటీ అధ్యక్షుడు ప్యాట జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షులు యావపురం విశ్వనాథం ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరశైవుల అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగా ఈశ్వరయ్య, కోశాధికారి కత్తి శివానంద్, ఉపాధ్యక్షులు ఉత్పత్తి శ్రీశైలం, నమస్కరి శివ, సిద్దేశ్వర్, సహాయ కార్యదర్శులు శంభు లింగం, కార్యానిర్వహక కార్యదర్శులు మటమ్ శివకుమార్, కే ప్రవీణ్, జగదీష్, కొప్పునూరు రాజేష్, యావపురం రవి, షాపూర్ నగర్ వీరశైవులు బి నాగరాజు గౌడ, రుద్రకుమార్, అమర్నాథ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని సత్కరించిన దళిత రత్న అవార్డు గ్రహీత రాజు వస్తాద్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు విచ్చేసిన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని దళిత రత్న అవార్డు గ్రహీత రాజు వస్తాద్ మర్యాద పూర్వకంగాను ఆయననుల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా రాజు వస్తాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి నెల రోజులపాటు కొనసాగే బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగియడంలో నగర పోలీసు ఉన్నతాధికారుల, అధికా రుల,పోలీసు సిబ్బంది సహకారం ఎంతో ఉందని ఆయన గుర్తు చేశారు.

# మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తారా సంస్థ నిర్వాహకులు కరణం శివ గణేష్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ చందానగర్, శ్రీ క్లినిక్ జెపి నగర్ సంయుక్తంగా బాచుపల్లి కెఆర్ సిఆర్ కాలనీ రోడ్ నెంబర్ 4 సాయి తరంగిణి అపార్ట్మెంట్ నందు మెగా హెల్త్ క్యాంప్ ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు దిగ్విజంగా నిర్వహించగా విశేష స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్లకు వారి స్టాఫ్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ అనిల్, ప్రవీణ్ కుమార్, జమదగ్ని, చంద్రశేఖర్ రెడ్డి, సంజీవ్, సురేష్ నాయుడు, శ్రీను, ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన బిజెపి నాయకురాలు సుహాసినికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమ్మానాన్నలు దేవుళ్లతో సమానం : ఎస్.మల్లారెడ్డి







నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మానాన్నలు దేవుళ్లతో సమానమని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సేవ చేయలేనివాడు సృష్టిలోని ఆలయాలన్నింటినీ దర్శించుకున్నా పుణ్యం లభించదని ఎస్.మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం భగవద్గీత జాగరణ ఫౌండషన్ ఆధ్వర్యంలో భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అమ్మ నాన్న పాద పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, ఆధ్యాత్మిక గురువు గీతా ప్రచారకులు యోగేష్ ప్రభు, భౌరంపేట్ బిఆర్ఎస్ కౌన్సలర్ బుచ్చిరెడ్డి, బీజేపీ కౌన్సిలర్ పీసరి కృష్ణా రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు గోనె మల్లారెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, సెర్టిఫికెట్స్, భగవద్గీత గ్రంధాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గుడ్ల జగదీష్, నాగశేషు, గోటికే శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..భవానినగర్ మాజీ అధ్యక్షులు,సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కీర్తి శేషులు ఎజికే రాజు ధశదిన కర్మ కార్యక్రమంలో అదివారం మాజీ కార్పోరేటర్ కోత్తరామారావు పాల్గోన్ని శ్రధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్,మురళీ పంతులు,వెంకట్ రాజు,శ్రీరాములు,సదాలక్ష్మీ,చిరంజీవి,రామకోటేశ్వర్ రావు,రాజు,రమణ ,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# ‘ఓలేటి’ ఊసులు, ఊహలు కవిత్వం ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ‘కొన్ని ఊహలు ఇంకొన్ని ఊహలు’ కవిత్వం పుస్తకం రవీంద్రభారతిలో ఘనంగా ఆవిష్కరణ జరిగింది. తెలంగాణప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీరమణాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చెప్పడమే కాదు చిప్పినవి ఆచరించినపుడే మనిషి గొప్పవాడవుతాడని అన్నారు. ఓలేటి పార్వతీశం మంచి కవిత్వం రాసారని, పూలనవ్వుల్ని పట్టుకున్న ఈ కవిత్వం గొప్పదన్నారు. మహాకవి నగ్నముని మాట్లాడుతూ కవులు పుడతారని, తయారు కారని, ఎక్కడా కవిత్వ ఫ్యాక్టరీలు లేవన్నారు. క వులు బాగా ఉన్నారని, ప్రచురించే పత్రికలే లేవన్నారు. డా.ఏనుగు నర్సింహారెడ్డి కవి సభకు అధ్యక్షత వ హించారు. ప్రముఖ కవయిత్రి శైలజామిత్ర మాట్లాడుతూ పుస్తకంలోని పలు కవితలను చదివి విన్పంచారు. అనుకరిస్తే కవులు తయారవరని, కవిత్వ సృజన సహజమైందని ఆమె అన్నారు. కిన్నెర సంస్థ రఘురాం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## జంతు ప్రేమికుల విరాళాలతో

# అతిపెద్ద వెటర్నరీ హాస్పిటల్స్








హైదరాబాద్, మేజర్ న్యూస్ :మా సరస్వతి, భారతదేశంలోని అతిపెద్ద వెటర్నరీ హాస్పిటల్స్‌లో ఒకటి మరియు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద వెటర్నరీ హాస్పిటల్/ పశువుల ఆసుపత్రి , రూ. 3 కోట్లతో ఏర్పాటు చేయబడింది, సత్య శివం సుందరం గౌ సేవా కేంద్రం, బురుజ్‌గడ్డ, పెద్దషాపూర్‌లో దాతృత్వవేత్తలు మరియు జంతు ప్రేమికులు అందించిన విరాళాల తో ఇది శంషాబాద్ సమీపంలోని బురుజ్‌గడ్డ తండా లో ఆదివారం ప్రారంభించారు.

5,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో అంబులెన్స్, ఆపరేషన్ థియేటర్, ఇంటెన్సివ్ కేర్ యూనిట్, డయాగ్నొస్టిక్ సదుపాయాలు, మెడికల్ డిస్పెన్సరీ, 5 మంది వెటర్నరీ డాక్టర్లు, ఐదుగురు అసిస్టెంట్లు, ఐదుగురు పారా మెడికల్ సిబ్బందితో పాటు ప్రత్యేక వైద్యులు, సర్జన్లు అందుబాటు లో ఉంటారు. దాతలు మరియు వారి కుటుంబ సభ్యుల తరపున చిన్న పిల్లలు రూహి అండ్ మెహర్ ప్రారంభించారు. వీరు 85 సంవత్సరాల ధర్మరాజ్



రాంఖా మనవడు మరియు మనవరాలు. ధర్మరాజ్ రాంఖా హంతువుల ప్రేమికుడు మరియు రెండు గోశాలలు శపించి 6000 అవులకు గత 30 సంవత్సరాలుగా ఆశ్రయం కల్పిస్తున్న మహాను బావుడు. మా సరస్వతి, భారతదేశంలోని అతిపెద్ద వెటర్నరీ హాస్పిటల్స్ ఆయన కృషి ఫలితంగా ఏర్పాటు చేయబడింది.

శ్రీ ధరమ్‌రాజ్ రంఖా మనవరాలు, చర్మవ్యాధి నిపుణురాలు అయిన డాక్టర్ నిషితా రాంకఖా వివరాలను తెలియజేస్తూ, ఈ సదుపాయం రోజుకు 10 సర్జరీలు చేయడంతోపాటు రోజుకు 100 జంతువులను చికిత్స చేసే సామర్థ్యం కలిగి ఉంది. ఆమె ప్రకారం, ప్రాథమిక అంచనాల ప్రకారం, ఇది సంవత్సరానికి 3000 శస్త్రచికిత్సలు చేయాలని మరియు %ప్రాణ%లో సంవత్సరానికి 36,000 జంతువులకు చికిత్స చేయాలని భావిస్తున్నారు.

అత్యాధునికమైన వెటర్నరీ హాస్పిటల్ సత్య శివం సుందరం గౌ శాల, గగన్‌పహాడ్‌లో ఆశ్రయం పొందుతున్న 3200 ఆవులుబీ బురుజుగడ్డలోని సత్య శివం సుందరం గౌ సేవా కేంద్రంలో 2800 ఆవులకు చికిత్స మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లోని గొర్రెలు, మేకలు, కుక్కలు వంటి జంతువులకు కూడా సేవలందిస్తాయి.

జంతు ప్రేమికుల విరాళాలతో మా సరస్వతి వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయబడింది. ఇది స్వీయ-నియంత్రణ, ఆధునిక డయాగ్నస్టిక్స్, ఒక ఎక్స్-రే యంత్రం, ఒక ఎండోస్కోప్, బ్లడ్-ఇన్సులిన్ ఎనలైజర్ మరియు అనేక ఇతర సౌకర్యాలతో అమర్చబడింది.

గగన్‌పహాడ్‌లో 3200 ఆవులు మరియు బురుజుగడ్డలో 2800 ఆవులకు ఆశ్రయం కల్పిస్తున్న సత్యన్ శివం సుందరం ఆవు ఆశ్రయం ఇప్పటికే ప్రసిద్ధి చెందింది మరియు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద గోశాలగా చెప్పబడుతోంది.

మా సరస్వతి వెటర్నరీ హాస్పిటల్ గత 30 సంవత్సరాలుగా గోవులను రక్షించే లక్ష్యంతో పనిచేసిన నగరంలోని రిటైర్డ్ స్వర్ణకారుడు 85 ఏళ్ల ధరమ్ రాజ్ రాంఖా యొక్క చిరకాల స్వప్నం. అతను చెప్పులు లేకుండా (ధరించకుండా) తిరుగుతుతాడు. మరియు గత 30 సంవత్సరాలుగా భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన జంతువు 'ఆవు' రక్షణలో మిషన్‌లో పనిచేస్తున్నాడు.

ధరమ్ రాజ్ రాంఖా 1991 నుండి గోవుల హక్కుల కోసం పోరాడుతున్నారు. 200 ఆవులతో చిన్న ప్రయత్నంగా ప్రారంభించిన ఈ ప్రయత్నం ఇప్పుడు సంఖ్య మరియు మద్దతు పెరుగుతోంది. నేడు, రెండు ప్రదేశాలలో ఉన్న 6000 ఆవులకు ఆశ్రయం, మేత మరియు వైద్య సహాయం అందించబడింది. అన్నింటికంటే మించి, వారికి ప్రేమ, గౌరవం మరియు గౌరవ అతిథిగా ఆతిథ్యం పొందుతాయి ఆవులు. మరియు ఆవులను రాజరికంగా చూస్తారు. జంతువుల కోసం అత్యాధునిక పశువైద్యశాల అనేది రాంఖాజీ జీవితకాల కల, అది ఇప్పుడు నెరవేరింది.

## ఆగస్టు 1న నగరంలో ఆటోల బంద్‌ను విజయతవంతం చేయాలి

### షేక్ హ్యాండ్ ఆటో డ్రైవర్స్ జేఏసీ పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పెండింగ్ లో ఉన్న ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 1న నగరంలో జరగనున్న ఆటోల బందును విజయవంతం చేయాలని షేక్ హ్యాండ్ ఆటో డ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఆటోల బంద్ రోజున మీటర్ చార్జీలు గత 10 ఎండ్లగా పెంచకపోవడానికి నిరసిస్తూ మీటర్లను దహనం చేస్తామని అన్నారు. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఆటోకు రూ. 12 వేల ఆర్థిక సహాయం వెంటనే అందించాలని కోరారు. ఆటో ఫైనాన్షియర్ల దోపిడీని అరికట్టడంతో పాటు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాల ఆటోలు నగరములో తిరగకుండా నిషేధించాలన్నారు. తనపై అకారణంగా దాడి చేసిన జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఆర్టిఏ ఆఫీసులో అవినీతిని అరికట్టడానికి మేము లంచాలు తీసుకోము అనే బోర్డులు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లంచాలు ఇవ్వకుంటే ఆర్టిఏ ఆఫీసులలో ఏ పని జరగడం లేదని, చివరకు లెర్నింగ్ లైసెన్సులు సైతం ఇవ్వడం లేదని ఆవేదన చెందారు. ఆర్టీసీ బస్సులలో మహిళల ఉచిత ప్రయాణానికి బదులు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం లంచాలను నిషేధించాలంటు వాల్ పోస్టర్లను ప్రదర్శించారు ఈ సమావేశంలో లక్ష్మీ నరసయ్య, ఆంజనేయులు, ముజహేద్ హస్మి ,మహబూబ్ అక్బర్ భాయ్, షేక్ షరీఫ్, షేక్ రహీం, మహమ్మద్ రజాక్ ,రమేష్, మహమ్మద్ అజీముద్దీన్, మహమ్మద్ లతీఫ్ ఖాన్, మధుకర్ ,వెంకట్రాంరెడ్డి, గడ్డం నరసింహ తదితరులు పాల్గొన్నారు

### థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సాంకేతిక సహకారంతో

## ఎనేబుల్డ్ యూనివర్సిటీని స్థాపించడం ద్వారా భారతదేశంలో ఉన్నత విద్య వ్యాప్తి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ యూనివర్సిటీ ప్రోగ్రాం నుండి సాంకేతిక సహకారంతో థాపర్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ డేటా సైన్స్ ని స్థాపించడానికి ఎన్.వి.ఐ.డి.ఐ. ఏ తో ఒక మరియు సహకారాన్ని సంతకం చేస్తున్నట్లు ప్రకటిం చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులు చేస్తూనే ఉంది, ఆవిష్కరణలను నడిపించడం, విద్య యొక్క భవిష్యత్తును పునర్నిర్మించడం మరియు జీవితాలను మార్చడం. %ఊవ్% మరియు ఎన్.వి.ఐ.డి.ఐ. ఏ మధ్య సంతకం చేసిన అవగాహన ఒప్పందం ప్రకారం, టి. ఏ . స్.ఎస్ ఐ , టి .ఐ.ఈ. టీ క్యాంపస్, పాటియాలాలో స్థాపించబడుతుంది. విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇద్దరికీ అవసరమైన ఏ .ఐ నైపుణ్యాలు మరియు జ్ఞానంతో సాధికారత కల్పించడానికి సమగ్రమైన విద్యా కార్యక్రమాలు, పరిశోధన అవకాశాలు మరియు ఆవిష్కరణ ప్రాజెక్ట్‌లను అందించడం ఈ సంచలనాత్మక చొరవ లక్ష్యం. ఏ . ఐ నావిగేషన్ సిస్టమ్‌ల నుండి ముఖ గుర్తింపు సాంకేతికతల వరకు రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారింది. అయినప్పటికీ, భారతదేశం ఏ .ఐ నైపుణ్యంలో గణనీయమైన అంతరాన్ని ఎదుర్కొంటోంది, ఈ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది.తో సాంకేతిక సహకారంతో ఈ ఏ .ఐ పాఠశాలను స్థాపించే అవకాశం గురించి మేము సంతోషిస్తున్నాము" అని థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ పద్మకుమార్ నాయర్ అన్నారు. "ఈ పని ఏ .ఐ నైపుణ్యంలోని అంతరాన్ని తగ్గించడమే కాకుండా ఈ పరివర్తన రంగంలో అత్యాధునిక పరిశోధన మరియు ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుంది. ఇది భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న విద్యార్థులను సృష్టించే విద్యను అందించాలనే మా దృష్టిని కూడా ఏర్పాటు చేస్తుంది." ". ఎన్.వి.ఐ.డి.ఐ. ఏ గ్లోబల్ ఏ .ఐ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్‌లో కీలకమైన ఆటగాడిగా, థాపర్ ఇన్స్టిట్యూట్ భారతదేశం అంతటా కొత్త తరం %ూ×% నిపుణులను పెంపొందించడానికి అత్యాధునిక ఎన్.వి.డి.ఐ. ఏ సాంకేతికతలను ఏకీకృతం చేస్తుంది" అని ఎన్.వి.ఐ.డి.ఐ. ఏ వద్ద ఆసియా సౌత్ మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ ధూపర్ అన్నారు. "కొత్త ఏ .ఐ పాఠశాల ఏ .ఐ నైపుణ్యంలోని అంతరాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది మరియు పరిశ్రమలో పురోగతి పరిశోధన మరియు ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుంది."

## రాష్ట్ర సీఎం యోగిని తక్షణమే అరెస్ట్ చేసి చట్ట ప్రకారం విచారించాలి



సైఫాబాద్, మేజర్ న్యూస్ : ప్రదేశ్ హత్రాస్‌లో బోలే భాబా సత్సగ్ కార్యక్రమం లో 150 మంది పౌరులు మరణానికి యోగి ఆదిత్యనాథ్ బిజెపి సర్కార్ బాధ్యత వహించాలని.. కార్యక్రమానికి ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర సీఎం యోగిని తక్షణమే అరెస్ట్ చేసి చట్ట ప్రకారం విచారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్ట్ న్యాయవాది దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు.హైదరాబాద్ లోని పార్టీ కేంద్రం కార్యాలయం లో జరిగిన జాతీయ జనరల్ బాడీ సమావేశంలో ఆయన యోగి ప్రభుత్వం పైన నిప్పులు చెరిగారు.బాబా కాళ్ళుపాదాలు కిందఇసుకనుతాకడానికి ప్రత్యేకకార్యక్రమం సీఎం యోగిఆదేశాలు మేరకే జరిగిందని కృష్ణ స్వరూప్ ఆరోపించారు. శాస్త్రీయ కాలం లో ఇలాంటి అనాగరిక కార్యక్రమం నిర్వహించడం నేరమ న్నారు. ఇది ముమ్మాటిమి బిజెపి యోగి సర్కార్ చేసిన హత్య కాండ గానే చూడాలన్నారు. అత్యంత అమానవీయా మరణాలు ఘటన పై భక్తి. ఆధ్యాత్మకత పేరు తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బిజెపి కి మద్దతు దారులైన బోలే బాబా ముఠా చేస్తున్న క్రిమినల్ మాఫియా చర్యలు పైన. డానికి అండదండలు అందిస్తున్న స్వామి ముసుగు లో ఉన్న యోగి బిజెపి సర్కార్ చేస్తున్న అరాచకం ఘటన ల పైన సుప్రీం కోర్ట్ చే జ్యూడిషల్ విచారణ జరిపించాలని కేంద్రం మోడీ సర్కార్ ను డిమాండ్ చేసారు. అవసరం అయితే సుప్రీం కోర్ట్ నెత్రుత్యంలో జాయింట్ పార్లమెంట్ కమిటీ చేత విచారణ జరిపించాలని ఈ ఘటనలకు బాధ్యత వహించి యూపీ యోగి ఆదిత్య నాథ్ ను అరెస్ట్ చేయాలని.. ఆయన సర్కార్ ను రాష్ట్ర పతి బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి చేసారు.

### నేడు బాచుపల్లిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేత

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హెచ్ఎండిఏ రోడ్డు వైన్డింగ్ వర్క్ కోసం 11 కెవి శ్రీ హెూమ్స్ కాలనీ ఫీడర్లోని కె.ఆర్.సి.ఆర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, మల్లంపేట్ గ్రామాల ప్రధాన రహదారి బాచుపల్లి సిగ్నల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎల్లవేళలా కృషి చేస్తున్నామని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్య పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు నిత్యం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని కలిసి పలు సమస్యలను విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నియోజకవర్గం పరిధిలో రానున్న రోజుల్లో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులను చేపడతామని హామీ ఇచ్చారు. ప్రతి అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

# సాయిరెడ్డి నగర్ పోచమ్మ తల్లి 6వ వార్షికోత్సవాలు..

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మైనం పల్లి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సాయిరెడ్డి నగర్ కాలనీ లో కొలువైన పోచమ్మ దేవాలయంలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 6వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఏమైల్. ఏ., వార్షికోత్సవాలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాధారంగా ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి తీర్థ ప్రశాదాలను అందించి, ఆ తల్లి ఆశీస్సులు ఎల్ల వేళల మీకు అండగాఉండేలా చూడాలని, ఆ మేరకు అమ్మ వారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి కాలనీ అధ్యక్షులు దిలీప్, ఉపాధ్యక్షులు శ్రీ లతా రెడ్డి,ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి, సహాదేవుడు, ప్రతాప్ రెడ్డి, దివ్యా వాణి, సంతోష్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, సాగర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, ఆలయ పూజారి నాగేశ్వరా సాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# అనంత న్యాయ కళాశాలలో ఘనంగా ఇంట్రా మూట్ కోర్ట్ కాంపిటీషన్

▸▸ పోటీలను ప్రారంభించిన కళాశాల కరస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డా. చంద్రమతి ▸▸ ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి ▸▸ పోటీలో ప్రథమ విజేతగా అశోకరెడ్డి తిప్పని బృందం

కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: న్యాయం కోసం పోరాడే యువ న్యాయవాదుల సందడితో "అనంత న్యాయ కళాశాల" మూడవ ఇంట్రా మూట్ కోర్ట్ మారుమ్రోగింది, కోవిడ్ టీకా కు సంబంధించిన అప్పీల్ కేసు అంశం పై జరిగిన పోటీలో 24 బృందాలుగా పాల్గొన్న కళాశాల న్యాయవిద్యార్థులు. ఈ కార్యక్రమంలో, చివరిరోజు ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి అనంత లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. డాక్టర్ జి.బి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీలు న్యాయ విద్యార్థులకు మంచి అవకాశం అని అన్నారు. అంతేకాకుండా, నూతన చట్టాలు బిఎస్ఎన్, బి ఎన్ ఎస్ ఎస్, బీ ఎస్ ఏ ల ఆవిర్భావం, ఆవశ్యకత పై లోతైన అవగాహనను కల్పించారు.నూతన చట్టాలపై ప్రజలలో అవగాహన పెంచడం ఎంతో అవసరమని చెప్పారు. అశోక్ రెడ్డి తిప్పని బృందం (ఇందిరా మరియు రెయిాశ) అత్యుత్తమ ప్రతిభను చాటి, ప్రథమ విజేతగా మరియు ఉత్తమ మెమోరియల్ గా కూడా అశోక్ రెడ్డి "లా ఆఫ్ మెమొరండమ్" ఎంపిక కాబడింది కాగా ఎన్. సాయితరుణ్ నేతృత్వం లోని టీం ( ఆర్.రవికుమార్, బి.జ్ఞానేశ్వరి),, రన్నర్ గా మరియు వందన ను ఉత్తమ మ్యూటర్ గా, ఉత్తమ రీసెర్చర్ గా ఎం. నవ్యకాంత్ లను న్యాయనిర్ణేతలు ప్రకటించారు గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించి అవార్డులను అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమతి మాట్లాడుతూ ఈ పోటీ న్యాయ విద్యార్థులలో న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచడమే కాకుండా, వారిలో మౌఖిక నైపుణ్యాలు, విశ్లేషణాత్మక సామర్థ్యాలను, మనోధైర్యంను పెంపొందించడానికి ఒక వేదికగా నిలిచిందని, ఈ పోటీ వారిలో మనోధైర్యాన్ని కూడా పెంపొందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు, అశోక్ రెడ్డి తిప్పని బృందం అత్యుత్తమ ప్రతిభను చాటి, ప్రథమ విజేతగా నిలిచింది. పోటీలో పాల్గొన్న జట్టు లను చెందిన వారిని అభినందించారు.మొత్తంమీద, అనంత న్యాయ కళాశాల మూడవ ఇంట్రా మూట్ కోర్ట్ కాంపిటీషన్ ఘనంగా నిర్వహించబడింది.



భవిష్యత్తులో న్యాయ వ్యవస్థకు దిక్సూచిగా నిలిచే యువ న్యాయవాదులకు ఈ పోటీ ఒక స్ఫూర్తినిచ్చింది.పోటీలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్స్ లను అందజేశారు.

అశోక్ రెడ్డి బృందంకు ప్రంశంశల వర్షం

న్యాయ చట్టాలపై అవగాహన,వాద-ప్రతివాదలతో వారు కనబరచిన మెలకువలతీరు, న్యాయ పరమైన చిక్కులను చేదించే విధానం, న్యాయమూర్తులను ఒప్పించిన విధానం, క్రమశిక్షణగా ప్రతివాదులను వాదనలతో ఇరుకున పెట్టే తదితర అంశాలపై

అత్యుత్తమ ప్రతిభను చాటి ప్రథమ విజేతగా మరియు ఉత్తమ మెమోరియల్ అవార్డు ను దక్కించుకోవటం విశేషం అని అశోక్ రెడ్డి బృందం పై కళాశాల అధ్యాపక బృందం మరియు కళాశాల విద్యార్థులు ప్రంశంసల వర్షం కురిపించారు.

# భార్యతో గొడవపడి చెరువులో దూకిన భర్త

## కాపాడిన కానిస్టేబుల్



ఆత్మహత్యకు పాల్పడిన నరేష్‌ని కాపాడుతున్న కానిస్టేబుల్ సత్యపాల్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వృత్తిరీత్యా డ్రైవర్ గా పనిచేస్తున్న సాయిని నరేష్ (23) తన భార్య రాణితో కలిసి బాచుపల్లి, రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉంటున్నాడు. కాగా ఆదివారం సాయిని నరేష్ తన భార్యతో గొడవ పడి బాచుపల్లి లోని భైరవుని చెరువు నందు దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ సత్యపాల్ రెడ్డి వెళ్లి అతనిని ప్రాణాలతో కాపాడాడు. తర్వాత వారిద్దరినీ పోలీస్ స్టేషన్ కి పిలిపించి భార్యాభర్తలు ఇద్దరికీ కౌన్సిలింగ్ చేసి ఇంటికి పంపించినట్లు పోలీసులు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రామన్ గౌడ్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే దానం నాగేందర్, సీనియర్ నాయకులు గడ్డం రామన్ గౌడ్ లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి బాల్య స్నేహితుడుగా తనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు . అనంతరం ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ఖైరతాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, హిమాయత్ నగర్ లో చేపడుతున్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. రానున్న రోజుల్లో తమ డివిజన్ లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాలని ముఖ్యమంత్రిని కోరారు.



కాప్రా,మేజర్ న్యూస్..రవాణా శాఖ,బీసీ వెల్ఫేర్ శాఖమంత్రి పోన్నం ప్రభాకర్ ను అదివారం కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి,చర్లపల్లి కార్పోరేటర్ బోంతు శ్రీదేవి యాదవ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా తమ డివిజన్ల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని వారు కోరారు.

# మూడో సంవత్సరం సాకా కార్యక్రమం - కాసాల ఏకాంబరం





సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : ఆశాడ మాసం మొదలైన సందర్బంగా అమ్మవారికి శా కార్యక్రమాన్ని ఆదయ్యనగర్, గాస్మండీ లో గల 18 దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. కాసాల ఏకాంబరం మరియు ఆలయ శ్రేయోభిలాషులు ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యల్గొని పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కాసాల ఏకాంబరం మరియు ఆలయ శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో వరుసగా మూడవ సంవత్సరం సాకా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు విద్యుత్, అటవీశాఖ, పారిశుద్ధ్యం, జీహెచ్ఎంసీ వంటి అన్ని శాఖలు సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు కాసల్ ఏకాంబరం, ఆలయ శ్రేయోభిలాషులు, భక్తులు మాజీ మంత్రి మరియు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మాదిగల సంకల్ప బలానికి 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిదర్శనం

▶▶ ఉద్యమానికి అండగా ఉన్న సమాజానికి రుణపడి ఉన్నాం ▶▶ ఎస్సీ వర్గీకరణతో పాటు అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతాం ▶▶ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముప్పై ఏళ్ళుగా నిలబడడానికి మాదిగల సంకల్పబలం, సమాజం అందించిన అండదండలే ప్రధాన కారణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆధునికరించబడిన ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. తరువాత తన పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసారు. సభలో మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనే ఆశయం గొప్పది కనుక సమాజం మొత్తం ఎమ్మార్పీఎస్ కు అండగా నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే గుండె జబ్బుల చిన్నారుల కోసం, వికలాంగుల కోసం, వృద్ధులు వితంతువులు కోసం అనాథ పిల్లల కోసం అలాగే బడుగు బలహీనవర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసి అరోగ్యశ్రీ తో పాటు అనేక సంక్షేమ పథకాలు సాధించడం జరిగిందని అన్నారు. పాలకులు ఎన్నో కుట్రలు చేసి ఉద్యమం నిర్వీర్యం చేయాలని నేటికీ చూస్తున్నప్పటికీ మాదిగలు చెక్కు చెదరకుండా నిలబడ్డారని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని సుధీర్ఘ కాలంగా నడుస్తున్న ఏకైక ఉద్యమంగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు రావెల కిషోర్ బాబు, మాజీ ఎంపి బి. వెంకటేష్ నేత, ప్రముఖ బిసి నేత కందుకూరు జగదీశ్వర్ రావు, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు రాగాటి సత్యం మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ, బస్తీవాసులు మల్లేష్ మాదిగ సుక్క పూల శేఖర్ మాదిగ, దేవేందర్ మాదిగ, మురళీధర్ మాదిగ, మల్లేష్ గంగపుత్ర, వేణుగోపాల్ గౌడ్, పర్వతాలు ముదిరాజ్, బాచి ముదిరాజ్ నరసింహారావు మాదిగ, సామ్సంగ్ మాదిగ, విజయరావు మాదిగ, మునిరాతి అరుణ్ మాదిగ, పూజలోల్ల రవి మాదిగ, వేల్పుల విష్ణు మాదిగ, కుమ్మరి సత్యనారాయణ మాదిగ, వి.ఎస్. రాజు మాదిగ, కొండపల్లి శివ మాదిగ, ఎంఎంఎస్ నాయకురాలు పుల్లకొల్లు రేణుకా మాదిగ, సూరారాం సుజాత మాదిగ, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహించేందుకే జామ్ జంక్షన్




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యువతను ప్రోత్సహించేందుకే జామ్ జంక్షన్ నగరంలో ప్రసిద్ధిగాంచిన మ్యూజికల్ బ్యాండ్స్ ను ప్రోత్సహించేందుకు ఓ జామ్ జంక్షన్ పక్కా రీజనల్ పేరుతో ఓ ఉత్సాహభరిత పోటీని నిర్వహిస్తున్నట్లు దర్శకుడు మారుతి తెలిపారు. ప్రసాద్ ల్యాబ్ లో జామ్ జంక్షన్ పక్కా రీజనల్ కార్యక్రమం పోస్టర్ ను ఆయన సినీ నిర్మాత ఎస్ కె ఎన్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు మారుతి మాట్లాడుతూ మారుతి టీం ఆర్ట్స్ శ్రీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో ప్రస్తుతం మ్యూజికల్ బ్యాండ్ ట్రెండ్ కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో ఏ మ్యూజికల్ బ్యాండ్ జరుగుతుందో తెలుసుకొని చాలామంది అక్కడికి వెళ్తున్నారని అలాంటివారిని మరింత ప్రోత్సహించేందుకు ఓ మంచి పోటీ పెడితే బాగుంటుందని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 6వ తేదీన హైటెక్స్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలో నగరంలోని ప్రధాన బ్యాండ్ లు పాల్గొంటారని వెల్లడించారు. ఇండియాలోని తొలిసారిగా రీజినల్ మ్యూజికల్ బ్యాండ్ పోటీలు స్థానిక భాషల్లో నిర్వహిస్తున్నామని త్వరలోనే ఇతర భాషల్లో కూడా వీటిని నిర్వహిస్తామని అన్నారు. కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేసేందుకు ఇది మంచి వేదికని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు అనిల్ కుమార్, శ్రీ ఈవెంట్ ఫౌండర్ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్స్, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి : వంగాల శ్రీనివాసులు



కొంపల్లి మేజర్ న్యూస్ : ఐసిడిఎస్ కేంద్ర ప్రభుత్వం పథకంలో గత 50 సంవత్సరముల నుండి అంగన్వాడీ టీచర్స్, ఆయాలు గౌరవేతనం పేరుతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అయినా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిన పాత జీవోను రద్దు చేయకపోవడంతో అంగన్వాడి టీచర్లు ఆయాలు మానసిక ఆందోళనలో చెందుతున్నారని అన్నారు. జూలై మూడున సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడి అసోసియేషన్ ప్రతినిధి వర్గం మంత్రి సీతక్కను కలువగా టీచర్లకు 2 లక్షల రూపాయలు హెల్పర్ కు 1 లక్ష రూపాయలు ఇస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు రిలీవింగ్ ఆర్డర్ ఇచ్చే వరకు విధులలో కొనసాగించి వారిని గౌరవంగా సన్మానించి బెనిఫిట్ డబ్బులు వెంటనే బ్యాంకుల్లో జమ చేయాలని ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని కోరారు.
లేనిపక్షంలో రాష్ట్రంలోని అంగన్వాడి టీచర్లు ఆయాలు పోరాటాలు ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా 'దండోర' 30యేళ్ళ సదస్సు...

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : మాదిగ, మాదిగ ఉపకులాల సంక్షేమకోసం ఆవిర్భవించిన 'దండోర' సంస్థ 30యేళ్ళవేడుక, సదస్సు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపన్న మాదిగ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మాదిగ హక్కుల ఉద్యమం 30యేళ్ళుగా విజయవంతం కావడం పట్ల మేడిపాపన్న మాదిగ హర్షం వ్యక్తం చేసారు.మాదిగ సామాజిక వర్గానికి ఇది పండుగరోజు అని అన్నారు. ఎంఆర్పీఎస్ ఉద్యమం గొప్ప చారిత్రిక ఉద్యమమని ఆయన అన్నారు. ఈ సుదీర్ఘపోరాటంలో 12మంది ఉద్యమకారులు అసువులు బాసారని అన్నారు. ఈ అమరవీరులకు సభ ఘననివాళులు అర్పించారు.విద్యావంతులు, మేధావులు, ఉద్యమకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణలో దళిత సమాజంలో 70శాతం మాదిగలు ఉన్నారని విద్య,ఉపాధి,రాజకీయాల్లో మాదిగల వాటా హక్కుగా దక్కాల్సిందేనని పాపన్న మాదిగ పేర్కొన్నారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణరాష్ట్రం అన్ని జిల్లాల నుండి వందలాదిగా కార్యకర్తలు ఈసదస్సుకు హాజరయ్యారు. ఉద్యమ కార్యాచరణపై గొప్ప చర్చ జరిగింది. మాదిగ సంస్కృతిపై,ఉద్యమాలపై కళాకారులు పాటలు పాడి జోష్ నింపారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నాని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ . అన్నారు.ఆదివారం గచ్చిబౌలి డివిజన్ నవోదయ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కాలనీలో ఉన్న పార్కులు, మౌళికవసతుల అభివృద్ధిపై ఆయన పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండలని,తన దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు.గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి మరో సారి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మనేపల్లి సాంబశివరావు,సురేష్,భారత్,జయద,వినయ్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## శేరిలింగంపల్లి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నా : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్ లోని శ్రీనివాస ఆనందం అపాపర్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలపై ఆదివారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు కాలనీలోని సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు.అనంతరం రాగం మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన డ్రైనేజీ సమస్యలను సత్వరమే చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులతో ఫోన్ లో స్వయంగా చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.సీసీ రోడ్డు వేసే సమయంలో స్థానిక వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. రైన్ వాటర్ రోడ్ల పై నిల్వకుండా డ్రైనేజీ లో కలిసే విధంగా తగు చర్యలు తీసుకుని క్రమబద్ధీకరణ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కృష్ణ రెడ్డి, శ్రీనివాస ఆనంద అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, జనరల్ సెక్రటరీ ప్రీతం, ట్రెజరర్ నిశాంత్, రెసిడెంట్స్ శ్రీలక్ష్మి, మీర, ప్రతాప్ రెడ్డి, కె పి రావు తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం పార్టీ నాయకులు శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమానులు విచ్చేసి శాలువాలతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాలులర్పించిన సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షుడు నందారం సీతారాం ఆధ్వర్యంలో సీతాఫలమండి అండేడ్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సీతారాం మాట్లాడుతూ జగ్జీవన్ రావ్ గారు రక్షణ మంత్రిగా మరియు అనేక ఉన్నత పదవులలో కొనసాగారని అతని సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కె. విద్యాసాగర్, రాజు, భాస్కర్‌గిరి, కృష్ణమూర్తి, జివి కృష్ణ, రవిప్రసాద్ గౌడ్, హరి, మేకల సారంగపాణి, అల్వాల్ పాండు, కంది నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన కోసం జులై 15 ఛలో సెక్రటేరియట్ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ



సోమాజిగూడ/ మేజర్ న్యూస్:సమగ్ర కులగణన, 2 లక్షల ఉద్యోగాల సాధన కోసం సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చారు బీసీ జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్. కామారెడ్డి, యూత్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఇతర బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ.. సమగ్ర కులగణన చేస్తామని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ పార్టీ..అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా..ఎందుకు కాలయాపన చేస్తుందో చెప్పాలని రాజారాం యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కొనుగోలు చేసి, తన సీటును పదిలం చేసుకునే పనిలోపడ్డారని ఆరోపించారు. బీసీ జనసభ ఆధ్వర్యంలో సమగ్ర కులగణన, 2 లక్షల ఉద్యోగాల భర్తీ కోసం ఇటు బీసీ జన్నసభ, అటు నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ మాత్రం పట్టించుకోకుండా అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీలు, విద్యార్థుల న్యాయమైన డిమాండ్స్ ను ప్రభుత్వం మెడలు వంచి వాగ్దానాలను అమలు చేయించాలంటే, జులై 15న జరిగే సెక్రటేరియట్ ముట్టడిని సంఘాలు, పార్టీలు అన్ని భేషజాలను పక్కనపెట్టి జయప్రదం చేయాలని రాజారాం యాదవ్ విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువతీ యువకులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసేంత వరకు వారికి అండగా బీసీ జనసభ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. 25 వేల పోస్టులతో మెగా డిఎస్సీని నిర్వహించడం, గ్రూప్- 2లో 2 వేలు, గ్రూప్-3లో 3 వేల ఉద్యోగాలు పెంచడంతోపాటు గ్రూప్-1మెయిన్స్ కి 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను అమలు చేయడం అసాధ్యం కాదన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీ పదవుల్లో తీవ్రమైన అన్యాయానికి గురవుతున్న బీసీలకు స్థానిక సంస్థల్లోనూ ప్రాతినిధ్యం వహించే అవకాశం ఇవ్వరా అంటూ కాంగ్రెస్ పెద్దలు సూటిగా ప్రశ్నించారు. సమగ్ర కులగణన జరిపి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంత వరకు బీసీ కుల, సంఘాల ఐక్య కార్యచరణతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. అలాగే..జులై 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగిరాకపోతే.. బీసీలు, నిరుద్యోగులు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జులై 15 సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ఎల్చాల దత్తాత్రేయ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అన్ని యూనివర్సిటీల విద్యార్థులు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి.జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, బీసీ అడ్వాకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటి, తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆనంతుల రామ్మూర్తి గౌడ్ విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య రాదత్ర అధ్యక్షుడు కొంపెల్లి రాజు, ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు లింగం శాలివాహన, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ సభ్యులు కొంగర నరహరి, పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చెస్ అసోసియేషన్‌లో అక్రమాలపై విచారణ జరిపించాలి

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మాజీ ఉపాధ్యక్షుడు మేజర్ శివప్రసాద్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలని ప్రభుత్వానికి చెస్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు మేజర్ కె ఏ శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ధన, సీనియర్ కోచ్ కందిరవి లతో కలిసి మాట్లాడారు. అసోసియేషన్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలతో నైపుణ్యవంతులైన క్రీడాకారులు క్రీడకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారులకు శిక్షణ ఇతర అవసరాల కోసం ఖర్చు చేయాల్సిన నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. అసోసియేషన్ లో ఇప్పటికే సుమారు రెండు కోట్ల నిధులు దుర్వినియోగం అయినట్లు ఆయన ఆరోపించారు. దీనిపై ఇప్పటికే తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. ప్రతిష్టాత్మకమైన చెస్ అసోసియేషన్ కు చెడ్డ పేరు తేవడమే కాక నిధుల దుర్వినియోగానికి పాల్పడటం యావత్ చెస్ క్రీడాకారులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందని ఆయన అన్నారు. దీంతో ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి నిధులు దారి మళ్ళకుండా చూడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చిత్ర పరిశ్రమలో జరుగుతున్న అన్యాయాలపై దృష్టి సారించండి

### -ముఖ్యమంత్రికి సినీ అండ్ టివి జూనియర్ ఆర్టిస్టు యూనియన్ విజ్ఞప్తి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కళా రంగంపై ఆసక్తితో చిత్ర పరిశ్రమ లోకి ప్రవేశించి తీవ్ర ఆర్థిక దోపిడికి గురవుతున్న జూనియర్ ఆర్టిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుగు సినీ అండ్ టీవీ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు కె. ఈశ్వర్ రావు, ఎం. వెంకటేష్,శంకురి రవీందర్ లు మాట్లాడారు. చిత్ర పరిశ్రమలో అడుగడుగునా వంచనకు గురవుతున్నది జూనియర్ ఆర్టిస్టులేనని అన్నారు. నిబంధనల ప్రకారం జూనియర్ ఆర్టిస్ట్ కి రోజుకు 900 చెల్లించాల్సి ఉండగా చెల్లింపులు జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యత్వం లేని వారిని షూటింగ్లకు పంపుతూ ఏజెంట్లు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. దీంతో అసలైన కళాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెంట్ల వ్యవహారంతో వేలాదిమంది జూనియర్ ఆర్టిస్టులు రోజు గడవని దుస్థితి లో కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. యావత్ చిత్ర పరిశ్రమ కోసం ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలను కొన్ని వర్గాల వారే అనుభవిస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. చిత్రపురి కాలనీలో చిత్ర పరిశ్రమకు చెందిన 24 క్రాఫ్స్ వారికి ఇండ్లు కేటాయించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇతరులకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. దీంతో కళా రంగమే జీవితం అనుకొని జీవనం సాగిస్తున్న కళాకారులకు నిరాశే మిగులుతుందని అన్నారు. చిత్రపురి కాలనీ లో జరుగుతున్న అవినీతి అక్రమాల తో యావత్ సినీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కనీస కార్మిక చట్టాలు అమలు చేయకుండా దోపిడీకి గురి అవుతున్నామని అన్నారు. వీటన్నింటి నేపథ్యంలో చిత్రపరిశ్రమంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రత్యేకగా దృష్టి సారించి తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో కె. ఈశ్వర్ రావు, ఎం. వెంకటేష్,శంకురి రవీందర్, ఎస్ కె సుభాని, రాజు, రవి శంకర్, సత్యం, నరేష్, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

## వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్. ఎనర్జీ అండ్ యుటిలిటీ ఇండస్ట్రీలో భారతదేశపు అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పవర్ కంపెనీతో ఒప్పందం...

1POINT1™

BUSINESS PROCESS PARTNERS

సోమాజిగూడ /మేజర్ న్యూస్: వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్, టెక్నాలజీ-ఎనేబుల్డ్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ సేవలలో ప్రముఖ ప్రొవైడర్, ఎనర్జీ మరియు యుటిలిటీ పరిశ్రమలో గణనీయమైన క్లయింట్ విజయాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం భారతదేశంలోని అతిపెద్ద మరియు అత్యంత ప్రసిద్ధ ఇంటిగ్రేటెడ్ పవర్ కంపెనీలలో ఒకటి.

భారతదేశం యొక్క అతిపెద్ద సమ్మేళనం యొక్క ముఖ్య భాగం అయిన గౌరవనీయమైన సంస్థ, భారతదేశంలోని ముంబైలో ఉన్న భారతీయ విద్యుత్ వినియోగం మరియు విద్యుత్ ఉత్పత్తి సంస్థగా పనిచేస్తుంది. దేశం యొక్క శక్తి స్వాతంత్ర్యానికి మద్దతునిస్తూ, దాని క్రెడిట్‌కు అనేక ప్రథమాలతో, సాంకేతికతను స్వీకరించడంలో కంపెనీ అగ్రగామిగా ఉంది. సోలార్ రూఫ్‌టాప్ మరియు వాల్యూ యాడెడ్ సర్వీసెస్‌తో సహా వాల్యూ చైన్‌లోని ప్రతి సెక్టార్‌లో అగ్రశ్రేణి ప్రైవేట్ ప్లేయర్‌లలో ఒక ప్రత్యేకతతో, సాంకేతికత, ప్రక్రియ మరియు ప్లాట్‌ఫారమ్‌పై ఇంధన రంగాన్ని నడిపించడంలో బ్రాండ్ ఘనత పొందింది. బ్రాండ్ ఇప్పుడు టెక్నాలజీ నాయకత్వం, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ ఎక్సలెన్స్, ప్రపంచ స్థాయి భద్రతా ప్రక్రియలు, కస్టమర్ కేర్ మరియు రాబోయే తరాలకు 'జీవితంలో వెలుగులు నింపడానికి' కట్టుబడి ఉన్న హరిత కార్యక్రమాలను నడపడంలో ఒక శతాబ్దానికి పైగా నైపుణ్యాన్ని కలిగి ఉంది.

ప్రముఖ %జు ఁ ఖ% బ్రాండ్, దాని అత్యాధునిక ఉత్పత్తులు మరియు సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు ప్రతిస్పందనగా, ఆదాయ పునరుద్ధరణ మరియు హామీ కోసం సమగ్ర బ్యాక్ ఆఫీస్ సేవలను అందించడానికి వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ సేవలు డేటా సేకరణ, ఇన్‌బౌండ్ మరియు అవుట్‌బౌండ్ సేవలు, కొత్త కస్టమర్‌లను ఆన్‌బోర్డింగ్ చేయడం మరియు ఇతర ప్రక్రియ మద్దతును కలిగి ఉంటాయి. అత్యుత్తమ కస్టమర్ సేవను అందించడంపై దృష్టి కేంద్రీకరించడంతోపాటు మద్దతు కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడం భాగస్వామ్యం లక్ష్యం.

తమ బలాలను కలపడం ద్వారా, యుటిలిటీ సెక్టార్‌లో కార్యాచరణ సామర్థ్యాన్ని మరియు కస్టమర్ సంతృప్తిని మెరుగుపరచడానికి రెండు సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ ఈ మిషన్‌కు సహకరించడానికి ఉత్సాహంగా ఉంది మరియు వ్యాపార ప్రక్రియ నిర్వహణ మరియు కస్టమర్ సర్వీస్ ఎక్సలెన్స్‌లో కొత్త మైలురాళ్లను సాధించడానికి ఎదురుచూస్తోంది.

## గోల్కొండ కోట కల్లుఘటం సాక బోనాల పోస్టర్ ఆవిష్కరణ

### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

### తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ





హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : గోల్కొండ కోటలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్లు ఘటం సాక బోనాల కార్యక్రమ పోస్టర్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ లు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ . గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ బోనాలు రాష్ట్ర కమిటీ నిర్వహణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏలిన గోల్కొండ కోటలో ఈ బోనాలు 11వసారి అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ... ఈ బోనాలు వేడుకలకు రాష్ట్రంలోని గౌడ జాతి బిడ్డలంతా రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాక అధ్యక్షులు బబ్బూరి బిక్షపతి గౌడ్ ,అధికార ప్రతినిధి పంజాల నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మెన రాజు గౌడ్, మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరాగౌడ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పచ్చిమడ్ల మానస గౌడ్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్, దొమ్మాట వెంకటేష్ ప్రజాపతి, రాజేందర్ రెడ్డి, సంఘ వెంకటరాజు, మధు, ఈశ్వరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట, భూదేవి హిల్స్ లో బాలకృష్ణ అనే భూకబ్జాదారుడు పరికి చెరువు ఎఫ్టిఎల్ ని ఆక్రమించి, స్మశాన వాటికలను ఆక్రమించి ప్లాట్లుగా చేసి అమాయక ప్రజలకు అమ్ముతున్నాడనని స్థానికులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆదివారం ఆయన స్థానికులతో కలిసి పరికి చెరువును సందర్శించి, ఆక్రమణలను పరిశీలించారు. సుమారు 500 కోట్ల విలువ గల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, స్మశాన వాటికలో ప్రయివేటుగా రోడ్లు వేసి, ప్లాట్లుగా చేసి లక్షల రూపాయలకి అమాయక ప్రజలకు అమ్ముతున్నారని స్థానికులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి వివరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూముల రక్షణకు కృషి చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తానని, చెరువులను కాపాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఆర్ఐ రజనీకాంత్, సీనియర్ నాయకులు రషీద్, మోతె శ్రీనివాస్ యాదవ్, గణేష్, ఒరుగంటి నరేష్ గౌడ్, గుమస్తా మధుసూదన్, నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు

## డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు : మాదాపూర్ డీసీపీ వినీత్






రాయదుర్గం,మేజర్ న్యూస్ : మాదాపూర్ లోని రాయదుర్గం ది కేవ్ పబ్ కేసులో కీలక విషయాలు వెల్లడించారు మాదాపూర్ డీసీపీ. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారిలో మొత్తం 24 మందికి పాజిటివ్ అని తేలింది. వీరిలో 24 మందిలో ప్రముఖులు ఉన్నారన్నారు డీసీపీ. పబ్ లోని డీజేలతో కలిసి నిర్వాహకులు డ్రగ్స్ అమ్మినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం పబ్ ఓనర్లు నలుగురు పరారీలో ఉన్నారు.. వారిపై కేసు బుక్ చేశామన్నారు డీసీపీ. అన్ని సాక్షాలు సేకరిస్తున్నాం.. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి.. ఎవరు సప్లయ్ చేస్తు న్నారనే వివరాలు ఆరా తీస్తున్నామన్నారు. డ్రగ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తామన్నారు మాదాపూర్ డీసీపీ వినీత్ .. స్కూళ్ళు, కార్పొరేట్ సంస్థలు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. డ్రగ్స్ అమ్మినా, వినియోగించిన కఠిన చర్యలు తప్పవన్నారు డీసీపీ.ది కేవ్ పబ్ మేనేజర్ శేఖర్ ను అదుపులోకి తీసుకున్నాం.. ఎన్ డీపీఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేశామన్నారు .. మత్తు పదార్థాలు బయటనుంచి తీసుకొని పబ్ లోకి ఎంటర్ అయ్యారని చెప్పారు. సోషల్ మీడియా లో ప్రచారం ద్వారా అందరూ పబ్ లో గాదర్ అయ్యారని అన్నారు. విచారణ అనంతరం పబ్ ను క్లోజ్ చేస్తామన్నారు. నగరంలో అన్ని పబ్ లను తనిఖీ చేస్తామన్నారు. అమెజాన్, టీసీఎస్ వంటి పెద్ద కంపెనీలు ఉద్యోగులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించాలని మాదాపూర్ డీసీపీ వినీత్ సూచించారు. గతంలో కూడా ఈ పబ్ లీక్ తరహా పార్టీలు జరిగాయను అనుమానాలున్నాయన్నారు. పబ్ ఓనర్స్ ను అదుపులోకి తీసుకుంటే మరింత సమాచారం వస్తుందన్నారు. ప్రస్తుతం పబ్ నిర్వాహకులు నలుగురు పరారీల్లో ఉన్నారని మాదాపూర్ డీసీపీ వినీత్ చెప్పారు.పోలీసుల రైడ్ లో మరికొంత మంది ప్రముఖులు దొరికారు. ఫొటోగ్రాఫర్ మహేష్ చంద్ర, ప్రముఖ అకౌంటెంట్ ఆదన్ చారి, అమెజాన్ సీనియర్ అసిస్టెంట్ ఎండీ షఫీ, అమెజాన్ కంపెనీలో సాఫ్ట్ ఎంప్లాయ్ కిరణ్ బాగానీ , ఎవరెస్ట్ మసాల వ్యాపార వేత్త మనీష్ గిరిధర్, అనిమేటర్ చింతం పూజిత్ , మ్యుజిషియన్ అబ్దుల్లా ఆయూబ్, బిజినెస్ మ్యాన్ మహ్మద్ రఫీ, అవంతి డిగ్రీ కాలేజీ విద్యార్థి సాయి ప్రనీత్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కిరణ్ కుమార్, టీసీఎస్ ఎంప్లాయిా సందీప్, బీఎఫ్ ఎక్స్ ఆర్టిస్ట్ పోతూరు వంశీకృష్ణ, బిజినెస్ మ్యాన్ ఎండీ రజా ఉన్నారు.

# విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు ఆశపడుతున్న వీసా స్కామ్మర్స్ తస్మాత్ జాగ్రత్త- నగర క్రైమ్స్ అండ్ సిట్ డి.సి.పి.

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్,సికింద్రాబాద్‌లోని జంట నగరాల్లో నేడు అనధికారికంగా వందలాది కన్సల్‌టెన్సిలు పుట్టుకువస్తున్నాయని,ఈ కన్సల్‌టెన్సీలు ప్రత్యేకంగా నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగాల ఇప్పిస్తామంటూ,విదేశాల్లో ఉద్యోగాలు పొందాలనుకునే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆశలు పుట్టిస్తారని,ఇలాంటి కన్‌సల్‌టెన్సీలపట్ల నిరుద్యోగ యువత చాలా అప్రమత్తంగా ఉండాలని నగర క్రైమ్స్ అండ్ సిట్ డి.సి.పి. ఓ ప్రకటనలో కోరారు. యు.కె.,మాల్ట,కెనడా,పోలండ్ దేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ లక్డికాపూల్‌లో ప్రత్యేకంగా మదాసు కుమార్ అనే వ్యక్తి రియాన్ విసాస్ అండ్ ఇమ్మిగ్రేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆనే పేరుతో ఓ కన్‌సల్‌టెన్సిని నడిపిస్తున్నాడన్నారు. వివిధ దేశాల్లో జాబ్ వీసాలకోసం ఉద్యోగాన్ని ఆశించే వారిని ఈ సంస్థ లక్ష్యంగా చేసుకుని,నిరుద్యోగ యువతను బాగా ఆర్షించేందుకు మంచి స్కిల్ కలిగిన సిబ్బందిని నియమించుకున్నాడన్నారు. ఆ సంస్థ సిబ్బంది అమాయక నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకుగాను డిజిటల్ అడ్వయిర్టయిజింగ్ ప్లాట్ ఫారమ్‌ను ఉపయోగించివారి కన్‌సల్‌టెన్సీ బాగా లక్ష్యాలను సాధిస్తుందని అంచనా వేసుకున్నారన్నారు. ఆ కన్‌సల్‌టెన్సీ వారు ఏకంగా జాబ్ ఆఫర్ లెటర్‌లు/స్పాన్సర్‌షిప్ సర్టిఫికేట్‌ను అందించేందుకు వీసా అండ్ ఇమ్మిగ్రేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌తో తగిన అనుబంధం కలిగి ఉన్న అనధికార ఏజంట్ల సేవలనుకూడ వారు దేశ,విదేశాల్లో నియమించుకున్నారన్నారు. రియాన్ వీసాస్ అండ్ ఇమ్మిగ్రేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మాదాసు కుమార్ నీతి,నిజాయితీని తుంగలో తొక్కి,తన ఏజంట్లు,సిబ్బందితో కుమ్మక్కుఅయ్యి,యు.కె..మాల్ట,కేనడా దేశాల్లో జాబ్ వీసాలు ఇప్పిస్తానను ముసుగులో సుమారు 100 మంది అమాయక నిరుద్యోగ యువతలకు విదేశీ ఉద్యోగాలు పేరిట వారిని నమ్మించి,ఏకంగా రూ. 7. 6కోట్లు వసూలు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. బాధితులకు అనుకూలంగా సేవా ఒప్పందాన్ని అందించి, ఆ ప్రిక్రియ నిజమైనదని,వారిని నమ్మించడానికి,తర్వాత బాధితులకు నకిలీ జాబ్ ఆఫర్ లెటర్‌లు,/స్పాన్సర్‌షిప్ సర్టిఫికేట్‌లను అందించి, సంబంధిత ఎంబసీ కార్యాలయాలకు సమర్పించి, అనంతరం ఎంబసీ కార్యాలయంలో పేర్కొన్న పత్రాలను పరిశీలించినప్పుడుఉ ,అట్టి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. కొంత మంది బాధితులకు ప్రవేశంపై నిషేధం విధించారు. వివిధ బాధితుల ఫిర్యాదులపై,క్రైమ్ నెం. 280/2023 అండ్ 282/2023 యు./ఎస్. రియాన్ వీసాలు అండ్ ఇమ్మిగ్రేషన్‌కు వ్యతిరేకంగా 406,420,467,471 ఐ.పి.సి. ప్రకారం మాదాసు కుమార్,అతని అనుచరులు మోసాలకు పాల్పడడంతో,వారిని సి.సి.ఎస్. పోలీసులు అరెస్టు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. నిరుద్యోగ యువతకు వీదేశీ ఉద్యోగాల పేరిట మోసం చేస్తున్న సోమాజీగూడలోని హెక్స్ మైగ్రేషన్ కన్సల్టెన్సీ-జపాలా శశాంక్, హిమాయత్‌నగర్‌లోని కెరీర్ సొల్యూషన్, మునమర్తి ప్రశాంత్ శర్మ అండ్ ఇతరులు,రే సెవన్ ఏడ్యుకేషన్ అండ్ ఇమ్మిగ్రేషన్ రూపేష్ కుమార్ కుడుముల అండ్ ఇతరులు,హోప్ స్టోన్ కెరీర్ కన్సల్టెన్సీ ప్రవేట్ లిమిటెడ్, ముత్యాల సందీప్‌రెడ్డి ,ఎస్.ఆర్.ఎన్. గ్లోబల్ వీసా హెల్ప్ ప్రైవేట్ లిమిటెడ్,మద్దాలి తిరుమల ఫణీందర్ కుమార్ అండ్ ఇతరులు,వి.వి. సాఫ్ట్ టెక్ సొల్యూషన్,ప్రైవేట్ లిమిటెడ్,ఏరుక్కుల వివేక్ వంటి వివిధ వీసా స్కామ్ మోసగాళ్ళపైకూడ ప్రత్యేకంగా కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించే ఇలాంటి మోసగాళ్ళ బారిన పడవద్దని, నిరుద్యోగ యువత ముందు ఈ క్రింది వాటిని పూర్తిగా నిర్ధారించుకోవాలని నగర క్రైమ్స్ అండ్ సిట్ డి.సి.పి.కోరారు. ప్రతి నిరుద్యోగ యువత దయచేసి,కన్సల్టెన్సీని బౌతికంగా సందర్శించంద్వారా సోషల్ మీడియాలో అంటే ఫేస్‌బుక్,వాట్సాప్,టెక్ట్స్ మెసెజ్/యూట్యూబ్‌లో పోస్ట్ చేయబడిన సమీక్షలపై ఆధారపడకుండా కన్సల్టెన్సీ వాస్తవికతను పూర్తిగా ధృవీకరించుకోవాలని డి.సి.పి. తెలిపారు. తాము ఏంపిక చేసుకున్న కన్‌సల్టెన్సీ ఏదైనా వీసా స్కామ్ కేసుల్లో తగిన ప్రమేయం ఉందో లేదో పూర్తి వివరాలను నిర్ధారించుకోవాలని,కన్సలెన్టీన్సిద్వారా ప్రాసెస్ చేయబడిన దరఖాస్తులకు సంబంధించిన పత్రాలను పూర్తిగా దృవీకరించుకోవాలన్నారు. ఇమ్మిగ్రేషన్ సైట్ ద్వారా పేర్కొన్న కన్సల్టెన్సీ అందించిన జాబ్ ఆఫర్ లెటర్‌లు/స్పాన్సర్‌షిప్ సర్టిఫికేట్‌ని నిర్ధారించుకోవాలని,ఇమ్మిగ్రేషన్ సైట్‌ద్వారా కన్సల్టెన్సీ అనుసరించిన ప్రక్రియను ధృవీకరించుకుని తగిన నిర్ణయాన్ని తీసుకోవాలితప్పా,కన్సల్టెన్సీల మాయమాటలకు లొంగిపోయి,వారి చేతిలో మోసపోవద్దని నిరుద్యోగ యువతకు కోరుతున్నట్లు డి.సి.పి. తెలిపారు.

# జల్‌పల్లిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 07):నాడు కులం పేరుతో బాధపడ్డ మా మాదిగలకు మందకృష్ణ మాదిగ అండతో నేడు మాదిగల గురించి గొప్పగా చెప్పుకునే స్థాయికి ఎదిగిందని జల్ పల్లి మున్సిపల్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ యంజాల శివకుమార్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జల్ పల్లి గ్రామంలో దండోరా పతాకాన్ని ఆవిష్కరించి, మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాదిగల హక్కుల సాధన కోసం ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లు పూర్తిచేసుకుందని, మాదిగలను ఏకతాటిపై నడిపిన తమ నేత మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో అవమానాలు భరించిన మాదిగలు నేడు ఉన్నత స్థాయికి ఎదిగి ప్రపంచంలోనే మాదిగల సత్తా చాటి,మాదిగల ఐక్యతను తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాదిగ అధ్యక్షుడు యంజల దేవేందర్, జి ఆర్ దానయ్య, వై నరసింహ, యాదగిరి, రామారావు, జామ సత్యం, వై కుమార్, జ్ఞానేశ్వర్, ఆర్ బాలరాజ్, బి కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెఎంసిలో అన్ని వార్డుల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం : మేయర్, డిప్యూటీ మేయర్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూలై 07) బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ వార్డుకు చెందిన యాదయ్య నగర్, ఇంద్ర నగర్, శ్రీనివాస్ నగర్ కాలనీలలో ఆదివారం సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్ లతా ప్రేమ్ గౌడ్ , డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధిలో ముందు ఉంచుతామని వెల్లడించారు. ప్రజలకు మౌలిక వస్తువుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా పేదల నివసించే బస్తీలకు ప్రత్యేక నిధులను కేటాయిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు తలారి చంద్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షాపురం టింకు రెడ్డి, నాయకులు వినయ్ రెడ్డి, కుమార్ యాదవ్, రాధాకృష్ణ, నరేష్ మరియు కాలనీల అధ్యక్షులు లక్ష్మణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్ సతీమణి భౌతికకాయానికి నివాళులర్పించిన స్పీకర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 7) ःసీనియర్ పాత్రికేయుడు బ్యాగరి వెంకటేష్ సతీమణి సంగీత ఆనారోగ్యంతో శనివారం చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీంభరత్, డీసీఎంఎస్ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆదివారం జరిగిన అంత్యక్రియాల్లో జిల్లాలోని సీనియర్ పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# 15న రవీంద్రభారతిలో 'సింగిడి' వేడుకలుః విశ్వకర్మ డీఆర్‌కే



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః సింగిడి కల్చరల్ ఆర్గనైజేషన్,తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నృత్యాంగణ-సాంస్కృతిక వేడుక రవీంద్రభారతిలో ఈనెల 15న నిర్వహిస్తున్నారు. డా.ఇంద్రాణి సుగుమార్ మలేషియా, పాయెల్ మజుందర్ మండల్ బెంగుళూరు, ఇనాక్షి మండల్ చే నృత్యప్రదర్శన ఉంటుంది అంజన రాజపక్ష శ్రీలంక సంస్మరణలో అవార్డులను ప్రదానం చేస్తున్నారు.పురస్కారగ్రహీతలు వీరే-డా.కే.ఎన్.రాజేశ్వరి శ్రీధర్ కూచిపూడి, జీ.కళ్యాణి కూచిపూడి,ఎన్.శ్రీలక్ష్మి, ఎం.అభినయతో పాటు స్నేహాంజలి డ్యాన్స్‌జోన్ విశాఖ వారికి ఈ పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు.మంత్రి క్రిష్ణారావు డా.మామిడి హరిక్రిష్ణ, డా.మందా జగన్నాథం ప్రొ.టి.గౌరీశంకర్,వీ.సుబ్రహ్మణ్యం,సత్యం మాస్టర్ అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు సింగిడి వ్యవస్థాపకలు విశ్వకర్మ డీఆర్‌కే ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూల 07): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 వసంతాల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, దండోరా జెండా ఆవిష్కరించారు. అనంతరం నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ... ఉద్యమంతో పీడిత వర్గాల ప్రజలకు మరెన్నో పథకాలు హక్కులు, ఆర్థిక పరిపుష్టి అందాలని, రాజ్యాంగ పరిరక్షణలో మహనీయుల స్ఫూర్తి అందరి హృదయాల్లో కదిలించాలని ఆకాంక్షించారు.